

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 5-07-2026 పేజీలు : 16


నిజామాబాదు బస్టాండ్ రద్దీని ఆసరాగా చేసుకుని మహిళల మెడలోని బంగారు గొలుసులు, పర్సులు చోరీ చేస్తున్న

## దొంగల ముఠా గుట్టు రట్టు



12 పేజీలో...

## గుడుంబాపై పోలీసుల ఉక్కుపాదం



- 10 లీటర్ల గుడుంబా స్వాధీనం,
- 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- విజన్ ఆంధ్ర కథనానికి స్పందన

భూపాలపల్లి జిల్లా జులై 04 ( విజన్ ఆంధ్ర ) జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అక్రమ మద్యం తయారీ, విక్రయాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా పలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మూరు గ్రామంలో పోలీసులు గుడుంబాపై దాడి నిర్వహించారు.

ఈ దాడిలో 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల బెల్లం పానకంను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అక్రమంగా గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఎక్కడైనా గుడుంబా తయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆస్తి పన్నుల సర్వేకు ప్రజలు సహకరించండి: కమిషనర్ రమేష్

బెల్లంపల్లి, జూలై 4 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని నివాస, వాణిజ్య భవనాల ఆస్తి పన్నుల (హౌస్ ట్యాక్స్) రివిజన్ సర్వేను మున్సిపాలిటీ శనివారం ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం కోసం 10 ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేశామని, అవి ఇంటింటికీ వెళ్లి ఆధునిక పరికరాలతో భవనాల కొలతలు తీసుకుని వివరాలను నమోదు చేస్తున్నాయని చెప్పారు.

ప్రజలు తమ భవనాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందించి సర్వే బృందాలకు సహకరించాలని ఆయన కోరారు. అదనపు నిర్మాణాలు, కొత్త అంతస్తులు, వినియోగంలో మార్పులు ఉంటే తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. అధికారుల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా అనుమానాస్పదంగా వ్యవహరించినా వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఆస్తి పన్నుల ద్వారా లభించే ఆదాయంతో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపర్చే అవకాశం ఉంటుందని కమిషనర్ రమేష్ పేర్కొన్నారు.

## విజన్ ఆంధ్ర ఎఫెక్ట్..!


హాస్టల్ ఆవరణే చెత్తకుప్పగా మారిందా..?

విజన్ ఆంధ్ర

టేకులపల్లి, జూలై 4 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే మీడియా ధర్మం. ఆ ధర్మాన్ని నెరవేర్చిన విజన్ ఆంధ్ర కథనం మరోసారి ఫలితాన్నిచ్చింది. జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ ఆవరణలో రోజుల తరబడి పేరుకుపోయిన చెత్తపై విజన్ ఆంధ్ర ప్రచురించిన కథనం సంబంధిత అధికారుల దృష్టిని ఆకర్షించింది. కథనం వెలువడిన అనంతరం గ్రామపంచాయతీ స్పందించి ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసింది. అనంతరం జ్యోతిబాపూలే హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్లు స్వయంగా రంగంలోకి దిగి హాస్టల్

కథనం కేవలం వార్త కాదు... మార్పుకు నాంది.

- కథనం పలికింది... వ్యవస్థ కదిలింది..!
- చెత్త కుప్పగా మారిన జ్యోతిబాపూలే హాస్టల్ ఆవరణకు విముక్తి
- గ్రామపంచాయతీ ట్రాక్టర్‌తో చెత్త తొలగించిన వర్కర్లు

3లో...

## వీబీజీ రామ్‌జీ పథకం రద్దు చేయాలి

- వీబీజీ రామ్‌జీ పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచొద్దు
- గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి
- ఉపాధి హామీపై కేంద్ర నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్

7లో...

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

-దుందిగల్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిసిన నాయకులు, ప్రజాప్రతినిధులు

-కాలనీల సమస్యలను వివరించి పరిష్కారానికి వినతి

-సానుకూలంగా స్పందించిన జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు

-శుభ కార్యక్రమాలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం

6లో...

## ఓటరు సవరణ కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు..

కుకునూరుపల్లి, జులై 4,విజన్ ఆంధ్ర : ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటరు సవరణ ప్రక్రియ కుకునూరుపల్లి మండల కేంద్రంలో విస్తృతంగా కొనసాగుతుంది. ఓటరు జాబితా సవరణ కోసం ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం కోసం అధికారులు ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేశారు.

2లో...

## సారపాక నుండి ఇరవేండి మణుగూరు పోయే రోడ్డు వెంటనే నిర్మాణాన్ని చేపట్టాలని

# సిపిఎం పార్టీ రాస్తారోకో



బూర్గంపాడు మండల ప్రతినిధి జులై 4 టవిజన్ ఆంధ్ర )

సారపాక నుండి ఇరవేండి మణుగూరు పోయే రోడ్డు వెంటనే నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేయటం జరిగింది. ఆ రోడ్లో స్కూలు బస్సులు గాని పెద్దపెద్ద వెహికల్స్ 18 టైర్లు బండ్లు మోటార్ సైకిల్ ట్రాక్టర్లు జామేల్ కర్రలతో భారీ ఎత్తున ఆ రోడ్లో తిరుగుతున్నాయి కానీ ఆ రోడ్డు గతంలో 2025లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాట్లేసి నిరసన తెలియజేసినం గాని తాత్కాలికంగా రోడ్డు పనులు చేశారు కానీ ఈ సంవత్సరం మళ్లీ అదే పరిస్థితి రోడ్డు మొత్తం వర్షానికి బీభత్సంగ గుంటలు బడి పెద్దపెద్ద నీటి చెరువుల్లాగా తయారై

సాయంత్రం అయితే చాలు ఆ రోడ్లో బండ్ల పైన పోయే పరిస్థితి లేదు గొంతులు పడి కాలు చేతులు విరిగిన పరిస్థితి ఉంది

అందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో శనివారం 4 న పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది వెంటనే ప్రభుత్వం గానీ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరావు వెంటనే జోక్యం చేసుకొని ఆ రోడ్డుని సిసి రోడ్డుగా నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ కోరుతుంది. ఈ నెలాఖరుకల్లా రోడ్డు నిర్మాణం చేయని యెడల పెద్ద ఎత్తున ప్రజల్ని కదిలించి రోడ్డుని దిగ్బంధం చేసి రాస్తారోకో చేస్తామని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని అధికారుల్ని హెచ్చరిస్తున్నాం

ఆర్ అండ్ బి అధికారులు చెవిటోడు ముందు శంఖం ఊదినట్టుగా ఉంది. అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొని సిసి రోడ్డు సారపాక నుండి మణుగూరు దాకా పోయే రోడ్డుని నిర్మాణం చేపట్టాలని డిమాండ్

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాఖ పాషా, వై అప్పారావు, ఆదురి నరసింహారావు, బత్తుల గోపాలరావు ,బోళ్ళ ధర్మారావు, కన్నయ్య, సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు

# దొడ్డి కొమురయ్య వర్ధంతి

### ఘన నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట జూలై 4 విజన్ ఆంధ్ర : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నా. దొడ్డి కొమురయ్య గారి ఆశయాలు సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం విలువలను కాపాడటం మనందరి బాధ్యత. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడం వారికిచ్చే నిజమైన నివాళి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, రైతు సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. దొడ్డి కొమురయ్య వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. దొడ్డి కొమురయ్య గారి త్యాగాన్ని స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారి ఆశయాలను భావితరాలకు చేరవేయడం, సమసమాజ నిర్మాణానికి కృషి చేయడం మనందరి బాధ్యత. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారు నేటి తరానికి ఎంతో స్ఫూర్తి దాయకం

ఆయనను ఆదర్శంగా తీసుకొని ఇప్పుడున్న కుల ఆత్మగౌరవ భవనాల్లో నిలిచింది ఏకైక భవనం కుర్మ భవనం మీరందరూ కలిసి ఐక్యంగా నిర్మించుకున్నారు. గతంలో ప్రభుత్వం దగ్గర భూములు ఆర్థిక నిల్వలు ఉండేవి ఇప్పుడు ప్రభుత్వం అందించేది విద్య తప్ప ఏమి లేదు. మన సామాజిక వర్గంలో విద్య ముఖ్యమైంది చదువుకున్నప్పుడు మనం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాం..ఇటీవల చేసిన కుల సర్వే లో ఏ కుటుంబాలలో అయితే ఉన్నత చదువులు చదివారో ఆ కుటుంబాలు ఉన్నత స్థాయిలో ఉన్నాయి..

# హైదరాబాద్‌లో జోయాలుక్కాస్ కొత్త అధ్యాయానికి శ్రీకారం

**- సినీనటి మాళవిక శర్మ చేతుల మీదుగా సుచిత్రలో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్ షో' ప్రారంభం**

**- జూలై 3 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు.. ఆకట్టుకుంటున్న అత్యాధునిక డైమండ్ కలెక్షన్లు**

పేట్ బషీరాబాద్, జూలై 3 (విజన్ ఆంధ్ర): ప్రముఖ ఆభరణాల సంస్థ జోయాలుక్కాస్ హైదరాబాద్‌లోని సుచిత్ర బ్రాంచ్‌లో నిర్వహిస్తున్న 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్ షో'ను ప్రముఖ సినీనటి మాళవిక శర్మ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో వినియోగదారులు, ఆభరణాల ప్రియులు పాల్గొని ప్రదర్శనను తిలకించారు. జూలై 3 నుంచి జూలై 19 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక డైమండ్ జ్యువెల్ షోలో దేశ, విదేశాల నుంచి ఎంపిక చేసిన అత్యాధునిక డైమండ్ ఆభరణాలను వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, నాణ్యత, విశ్వసనీయతకు జోయాలుక్కాస్



ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వినూత్న డిజైన్లతో కూడిన డైమండ్ ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ జ్యువెల్ షోలో ప్రత్యేక కలెక్షన్లతో పాటు ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్రత్యేక రాయితీలు కూడా అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రదర్శనలో డైమండ్ నెక్లెస్‌లు, రింగులు, చెవిపోగులు, బ్రేస్‌లెట్లు తదితర ఆధునిక డిజైన్ల ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ అరుదైన అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని జోయాలుక్కాస్ ప్రతినిధులు కోరారు.

# ఓటరు సవరణ కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు..

కుకునూరుపల్లి, జులై 4,విజన్ ఆంధ్ర : ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు సవరణ ప్రక్రియ కుకునూరుపల్లి మండల కేంద్రంలో విస్తృతంగా కొనసాగుతుంది. ఓటరు జాబితా సవరణ కోసం ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం కోసం అధికారులు ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేశారు. శనివారం ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి, తమ సందేహాలను అధికారులను అడిగి తెల్సుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డెస్క్ లో పంచాయతీ కార్యదర్శి స్వప్న, జిపిఓ సునీత, బిఎల్ఓ లు శ్రీధర్, భాగ్య, పరిపూర్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, పంచాయతీ సిబ్బంది రాజు ఓటరు సవరణ పత్రాలను నింపడం జరిగింది.

---

# ఉపాధ్యాయులకు 3 రోజుల వినూత్న శిక్షణ!




**రిటైర్డ్ ఒకేషనల్‌టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి**

అక్కన్నపేట 4 జూలై విజన్ ఆంధ్ర :రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, TREIS, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాల పెంపుదల లక్ష్యంగా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి (SCERT) శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, GHMs, LFL HMs మూడు రోజుల పాటు "ఇన్-సర్వీస్ ట్రైనింగ్ ఆన్ ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ త్రూ ట్రాన్స్‌ఫార్మేటివ్ క్లాస్‌రూమ్ ప్రాక్టీసెస్" పేరుతో శిక్షణా తరగతులను నిర్వహించనుంది. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఉత్తర్వులు (Rc.No.347/C&T/SCERT-TG/2026) జారీ చేశారు. ఈ శిక్షణా కార్యక్రమాలను స్టేట్, డిస్ట్రిక్ట్, మండల్ లెవెల్స్ లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ కు హైదరాబాద్‌లో 02.07.2026 నుంచి 25.07.2026 వరకు మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి Residential Training ఎస్సీఈఆర్టీ నిర్వహిస్తోంది.

డీఈఓలకు కీలక ఆదేశాలు!

రాష్ట్ర స్థాయి శిక్షణ ముగిసిన వెంటనే, అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు తమ జిల్లాల్లో జిల్లా మరియు మండల స్థాయి శిక్షణా తరగతులను ఆలస్యం లేకుండా షెడ్యూల్ ప్రకారం ప్రారంభించాలని ఆదేశించారు. ఈ శిక్షణ తరగతుల నిర్వహణకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు వీలుగా.. ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులలో 50 శాతం మందిని మొదటి విడతలో, మిగిలిన 50 శాతం మందిని రెండో విడతలో శిక్షణకు పంపాలి.

శిక్షణా కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు, డైట్ కళాశాలలు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు, అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఎంపిక చేయాలి.

ఉపాధ్యాయులందరూ వంద శాతం హాజరయ్యేలా ముందస్తుగానే సమాచారం అందించాలి. శిక్షణకు వచ్చే వారు తమ సబ్జెక్ట్ పాఠ్యపుస్తకాలు/మాడ్యూల్స్ వెంట తెచ్చుకోవాలి.

శిక్షణలో పాల్గొనే వారందరికీ వర్కింగ్ లంచ్, టీ, స్నాక్స్, తాగునీటితో పాటు నోట్‌బుక్, పెన్ అందించాలి. బిశిక్షణా ఖర్చుల నిమిత్తం అంచనా వ్యయంలో 50 శాతం నిధులను ముందుగా విడుదల చేయనున్నారు. శిక్షణ పూర్తయిన 10 రోజులలోపు యుటిలైజేషన్ సర్టిఫికెట్, original జీఎస్టీ బిల్లులను సమర్పించిన తర్వాత మిగిలిన 50 శాతం నిధులను విడుదల చేస్తారు. ముఖ్యంగా, రిసోర్స్ పర్సన్లకు, వెండర్లకు, ఇతర లబ్ధిదారులకు చేసే అన్ని చెల్లింపులు కేవలం ఆన్‌లైన్/ఎలక్ట్రానిక్ విధానంలోనే జరగాలని, నగదు రూపంలో చేసే చెల్లింపులను అనుమతించేది లేదని ఎస్సీఈఆర్టీ స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల స్థాయి శిక్షణా కార్యక్రమాలను నిర్ణీత కాలపరిమితిలోగా (ఆగస్టు 15, 2026 నాటికి) ఖచ్చితంగా ముగించాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులను ఎస్సీఈఆర్టీ ఆదేశించింది. బిబి

# విజన్ ఆంధ్ర ఎఫెక్ట్..!



ఆవరణలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను పూర్తిగా తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. దీంతో కొంతకాలంగా అపరిశుభ్రంగా కనిపించిన హాస్టల్ ఆవరణ మళ్లీ పరిశుభ్రంగా మారింది. ఈ పరిణామం మరో విషయాన్ని స్పష్టం చేసింది. సమస్యలు ప్రజల మధ్య ఉన్నప్పటికీ, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లే వేదికగా మీడియా నిలిచినప్పుడు పరిష్కారానికి మార్గం సుగమమవుతుందనే విషయం మరోసారి రుజువైంది. అయితే చెత్త తొలగించడంతో బాధ్యత ముగిసినట్లు కాకుండా, ఇకపై హాస్టల్ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా గ్రామపంచాయతీ క్రమం తప్పకుండా చెత్త సేకరణ చేపట్టడం, హాస్టల్ సిబ్బంది పరిశుభ్రతను నిరంతరం పాటించడం, స్థానికులు కూడా చెత్త వేయకుండా సహకరించడం అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలు

కారేపల్లి,జులై 4 (విజన్ ఆంధ్ర) : కారేపల్లి పెద్దమ్మతల్లి దేవాలయ తొమ్మిదవ వార్షికోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించ బడుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని దేవాలయ ఉత్సవ కమిటీ తెలిపింది. శనివారం పెద్దమ్మతల్లి దేవాలయంలో వారు మాట్లాడుతూ...దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా 5వ తారీకున ఆలయ పూజారి ముక్కామల మల్లికార్జున ఆధ్వర్యంలో మామిడి తోరణముల అలంకరణ,6-51 నిమిషాలకు అమ్మవారికి పంచామృత అభిషేకము,8 గంటలకు అవిఘ్నేశ్వర పూజ పుణ్యాహవరనులు, రక్షాబంధనం,కుంకుమ పూజ,గణపతి, మృత్యుంజయు,నవగ్రహ శాంతి పూజలు జరుగుతాయన్నారు. 7వ తారీకు శ్రీ పెద్దమ్మతల్లి గ్రామ సేవ ఊరేగింపు,8వ తేదీన అమ్మవారికి బోనాల సమర్పణతో ఈ వేడుకలు ముగిస్తాయని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలని కోరారు.

# ఈ నెల 7న ఈదుమూడిలో 'మాదిగల పుణ్యక్షేత్రం' శంకుస్థాపన

### - భారీగా తరలిరావాలని పోస్టర్ ఆవిష్కరణలో నాయకుల పిలుపు

మల్హర్, జూలై 03 విజన్ ఆంధ్ర : ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ నెల 07 న ఉదయం 10 గంటలకు ఈదుమూడి గ్రామంలో మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కలగురా తిరుపతి మాదిగ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూడిద సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మాదిగ జాతి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచే "మాదిగ అమరవీరుల స్తూపం" ఈ పుణ్యక్షేత్రంలో ప్రతిష్టించనున్నట్లు వివరించారు. ఈ చారిత్రాత్మక మహోత్సవాన్ని విజయవంతం



చేయడానికి జిల్లా నలుమూలల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ మహాజనులు భారీ సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇందారపు సమ్మయ్య, ఇందారపు మొగిలి, కోలుగురి రాజేష్, కేసారపు సురేందర్, బూడిద సాగర్, బూడిద రాజసమ్మయ్య, గుగ్గిళ్ల రాజకుమార్, కోలుగురి సమ్మయ్య, ఇందారపు కుమార్, ఇందారపు రమేష్, మరపాక దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాక్షిత్ ఎన్‌క్లేవ్‌లో ప్రజా సమస్యలపై కూన శ్రీనివాస్ గౌడ్ క్షేత్రస్థాయి పరిశీలన

**-అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించిన డీసీసీ ఉపాధ్యక్షులు**

**-సీసీ రోడ్లు, నాలా పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశం**

**-ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమన్న కూన శ్రీనివాస్ గౌడ్**

**-సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని హామీ**

కుత్బుల్లాపూర్, జూలై 4 (విజన్ ఆంధ్ర): గాజులరామారం డివిజన్ పరిధిలోని వాక్షిత్ ఎన్‌క్లేవ్--1, వాక్షిత్ ఎన్‌క్లేవ్--2 కాలనీలలో నెలకొన్న తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, నాలా పునరుద్ధరణ తదితర సమస్యలను మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వాటర్ వర్క్స్ డీజీఎం రవీందర్, సీఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన ఆయన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. స్థానికులు అందజేసిన వినతులను స్వీకరించి, ముఖ్యంగా తాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అదేవిధంగా నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. నాలా



పునరుద్ధరణ అంశాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కూన శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడం ప్రజాప్రతినిధులు, అధికారుల ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, కాలనీ ప్రతినిధులు గోపాల్ రెడ్డి, సూరపు రాజు, శ్రీకాంత్ రెడ్డి, వల్లెపు వేణు, అంజన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిశ్శబ్ద దీపం... ఆశల అక్షరం..

- మనసుంటే మార్పు సాధ్యం.. సేవుంటే విజయం సాధ్యం..
- ప్రత్యేక పిల్లల కలలకు రెక్కలు తొడిగిన గురువు
- సమాన అవకాశాల కోసం సాగుతున్న సేవా యజ్ఞం
- సమర్పణతో సాగుతున్న ప్రత్యేక విద్యా ప్రస్థానం

లి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పంజాల ప్రశాంత్ గౌడ్ పై "విజన్ ఆంధ్ర "ప్రత్యేక కథనం

కుకునూరుపల్లి, జులై 04,విజన్ ఆంధ్ర :సమాజంలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు కూడా తమ ప్రతిభను చాటుకొనే అవకాశాలు పొందాలంటే వారికీ సరియైన విద్య, శిక్షణ, ప్రోత్సహం అవసరం. అదే లక్ష్యంతో చిన్న కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పంజాల ప్రశాంత్ గౌడ్ ఎంతో అంకితభావంతో సేవలందిస్తూ అనేక మంది విద్యార్థుల జీవితాల్లో ఆశాజ్యోతిని వెలిగిస్తున్నారు. విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకొని, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అందించడం, వారి మానసిక, సామాజిక, భావోద్వేగ వికాసానికి తోడ్పడటం ఆయన ప్రత్యేకత. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా నిరంతరం కృషి చేస్తు విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు, ఉపాధ్యాయు ప్రశంసలు పొందుతున్నారు ఈ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్. సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యా సామాగ్రి పంపిణి, అవగాహన సదస్సులు, ప్రత్యేక అవసరాల పిల్లల హక్కులపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు అవసరమైన సహాయం అందించేందుకు సేవాభావం కలిగిన వ్యక్తులను సమన్వయం చేస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు ప్రశాంత్ గౌడ్. ప్రతి చిన్నారికి నేర్చుకొనే హక్కు ఉంది. "ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ప్రేమ,



సహనం, సరైన అవకాశాలు కల్పిస్తే వారు కూడా సమాజంలో ఉన్నత స్థానాన్ని సాధించగలరు "అనే నమ్మకంతో ప్రశాంత్ గౌడ్ తన సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలు ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. విద్య ద్వారా జీవితాలను మార్చాలనే సంకల్పంతో సాగుతున్న ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, ఇంకా ఎక్కువ మంది విద్యార్థులకు చేరాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు. పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందిచడం, విద్యార్థుల కుటుంబాలకు నిత్య అవసర సరుకులు అందించడం, ఆర్థిక సహాయం చేయడం ఇలా సేవా అనేది చిన్నదా? పెద్దదా? అనేది కాకుండా సేవా చేయాలనే ఆలోచన రావడం.. సమాజంలో నిజమైన మార్పు సేవతోనే సాధ్యం.. ఆ సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న పంజాల ప్రశాంత్ గౌడ్ వంటి వ్యక్తులు మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు నెల నెల క్రమం తప్పకుండ వచ్చే జీతంతో జీవితాన్ని సాఫిగా కొనసాగించవచ్చు అనే ఆలోచనలు చేసే ఈ రోజులలో పేద విద్యార్థుల కుటుంబాలకు, విద్యార్థులకు తోచిన సహాయం చేస్తున్న స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రశాంత్ గౌడ్ ను, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని, ఎల్ల వేళల తన సూచనలు, సలహాలు ఇస్తూ, వారి కార్యక్రమాల కొనసాగింపులో భాగస్వామ్యం అవుతున్న మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్యను ప్రజలు అభినందిస్తున్నారు. ఆధారం ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతూ , సేవా స్ఫూర్తికి చిరునామాగా నిలుస్తున్న పంజాల ప్రశాంత్ గౌడ్ ను "విజన్ ఆంధ్ర పత్రిక "ప్రత్యేక కథనం ద్వారా అభినందనలు తెలియజేస్తుంది...



## నేడు మణ్యంవీరుడు అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా ఆ విప్లవజ్యోతిని గుర్తుచేసుకుంటూ..

### ఎం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి

భారత స్వాతంత్య్ర ఉద్యమంలో బ్రిటీషు పాలకులను గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి. ఈ మన్యం వీరుడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్య్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమన్ని ఢీకొట్టిన విప్లవ వీరుడు.

అల్లూరి సీతారామ రాజు 1897 జూలై 4 న విశాఖ జిల్లాలో జన్మించారు. ఆరవ తరగతి చదువుతున్న వయసులోనే తండ్రిని కోల్పోవడం రాజు జీవితంలో పెనుమార్పులే తీసుకువచ్చింది. స్థిరాదాయం లేక, పేదరికం వలన రాజు కుటుంబం అష్టకష్టాలు పడింది. స్థిరంగా ఒకచోట ఉండలేక వివిధ ప్రదేశాలకు వెళ్ళి నివసించవలసి వచ్చింది. పినతండ్రి రామకృష్ణంరాజు ఆర్ధికంగా ఆ కుటుంబాన్ని ఆదుకునేవారు. తండ్రి పాలనలేమి రాజు చదువుపై కూడా ప్రభావం చూపింది. ఆ కాలంలో ఆ కుటుంబ జీవన ప్రయాణం అలా సాగింది.

-గిరిజనుల జీవన విధానాన్ని..

సీతారామరాజు 1909లో భీమవరం దగ్గరి కొవ్వాడ గ్రామానికి నివాసం మార్చారు. భీమవరంతోపాటు, రామచంద్రపురం, కాకినాడలో విద్యాభ్యాసం చేశారు. మిషన్ హైస్కూలులో చదివే రోజుల్లో కొవ్వాడ నుండి నడచి వెళ్ళేవాడు. చదువు మందగించి, ఆ సంవత్సరం పరీక్ష తప్పాడు. ఆతర్వాత నర్సాపురం దగ్గరి చించినాడ గ్రామంలో స్నేహితుడి ఇంటిలో గుర్రపుస్వారీ నేర్చుకున్నారు. రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కలగల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవారు సీతారామరాజు. ధారకొండ, కృష్ణదేవు పేట మొదలైన ప్రాంతాలు సమయంలో చూశారు.

1922 ఆగష్టు 22న మన్యంలో తిరుగుబాటు ప్రారంభం అయింది. రంపచోడవరం ఏజన్సీలోని చింతపల్లి పోలీసు స్టేషనుపై 300 మంది విప్లవ వీరులతో రాజు దాడిచేసి, రికార్డులను చింపివేసి, తుపాకులు, మందుగుండు సామాగ్రిని తీసుకువెళ్ళారు. ఆ తర్వాత మన్యంలోని చింతపల్లి, రంపచోడవరం, కృష్ణదేవిపేట, రాజొమ్మంగి, అడ్డగీతల, నర్సీపట్నం, అన్నవరం వంటి పలు ప్రాంతాల్లో విప్లవోద్యమాలు కొనసాగించారు. చివరకు 1924 మే 7న బ్రిటీషు సేనలకు అల్లూరి సీతారామరాజు పట్టుబడటంతో కాల్చి చంపారు. మే 8న అలూరి మృతదేహం ఫోటోలను బ్రిటీషు పాలకులు విడుదల చేశారు. దేశమాత స్వేచ్ఛ కోసం అసువులుబాసిన అగ్గి పిడుగు అల్లూరి అమరజీవి. సీతారామరాజు జీవితం ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది అని ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు

## ఆధునిక సాగు పద్ధతులతోనే అధిక దిగుబడులు

బోథ్, జూలై 4. (విజన్ ఆంధ్ర) ఆధునిక సాగు పద్ధతులతోనే అధిక దిగుబడులు పొందవచ్చని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్ అన్నారు. సోనాల మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కాటన్ ప్రొడక్టివిటీ – కపాస్ క్రాంతి కార్యక్రమం లో భాగంగా రైతులకు ఉచిత సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటించడం వల్ల పెట్టుబడి వ్యయం తగ్గి అధిక లాభాలు పొందొచ్చని అన్నారు. అధిక సాంద్రత పద్ధతి అనుసరించడం ద్వారా తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ దిగుబడి సాధించే అవకాశం ఉందని రైతులకు సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ మంచి పంట దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్కెట్ డైరెక్టర్ జంగాల బోజన్న,సుదర్శన్,రైతులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు..

కుకునూరుపల్లి, జులై 04,విజన్ ఆంధ్ర : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కుర్మ సంఘం నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుర్మ సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ ఐలం శివ మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన రైతు పోరాటంలో ఆనాడు ఉన్న పాలకులకు వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు అయిన దొడ్డి కొమురయ్య కుర్మ జాతిలో జన్మించడం జాతికే గర్వకారణం అని అన్నారు. దొడ్డి కొమురయ్య త్యాగం ఒక వ్యక్తి కథ కాదని, అది రైతుల ఆత్మగౌరవం,సమానత్వం, సామాజిక న్యాయం కోసం జరిగిన ప్రజా పోరాటానికి ప్రతీకగా నిల్చిందన్నారు. గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కుర్మ సంఘం ప్రతినిధులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఆయన పోరాట స్మృతులను గుర్తు చేసుకున్నారు.



## అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొని మోసపోవద్దు

### తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో బోర్డుల తొలగింపు

### - అనుమతులు లేకుంటే కఠిన చర్యలు..

### పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి

మల్హర్, జూలై 03 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కాపురం శివారులో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్లలో అధికారులు శుక్రవారం బోర్డులను తొలగించారు. ఈ సందర్భంగా తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎవరైనా సరే ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, ప్రజలు ఎవరూ కూడా ఇటువంటి అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని పిలుపునిచ్చారు. స్థలాలు లేదా ప్లాట్లు కొనేముందు ముందస్తుగా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, అన్ని రకాల అనుమతులు ఉన్నాయో లేదో సరిచూసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వారి వెంట పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై కొత్త మార్గదర్శకాలు.. టీచర్లకూ బాధ్యతలు...

అక్కన్నపేట జూలై 4 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణకు సంబంధించి ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. వీటికి ప్రభుత్వ ఆమోదం లభించిన అనంతరం అమల్లోకి తీసుకురానున్నారు. ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన నిర్వహణలో ప్రధాన బాధ్యత ప్రధానోపాధ్యాయుడిపైనే ఉండగా, ఇకపై ప్రతి రోజు ఒక ఉపాధ్యాయుడికి భోజన పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించేలా ప్రతిపాదించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కూడా సూచించారు.

ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తినా సంబంధిత విధుల్లో ఉన్న ఉపాధ్యాయుడే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరిగితే సంబంధిత ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు, సర్వీస్ రికార్డులో ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయాలని ప్రతిపాదించారు. ఇవి భవిష్యత్తులో ఇంక్రిమెంట్లు, పదోన్నతులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అలాగే వంటగది పరిశుభ్రత, పాత్రల శుభ్రత, తాగునీటి నాణ్యత వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. తాగునీరు కలుషితంగా ఉంటే సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసే విధానాన్ని కూడా పరిశీలిస్తున్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలును మరింత పారదర్శకంగా చేయడానికి స్థానిక పేరెంట్స్ కమిటీలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్నారా లేదా అనే అంశాన్ని కూడా ఈ కమిటీలు పర్యవేక్షించనున్నాయి.

అదేవిధంగా, పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టాలని అధికారులు యోచిస్తున్నారు. ప్రతి రోజు భోజన నాణ్యత, పరిశుభ్రత, పర్యవేక్షణ వివరాలను అందులో నమోదు చేయాల్సి ఉంటుంది. నిర్లక్ష్యం నిరూపితమైతే శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశముంది.

అయితే ఈ ప్రతిపాదనలపై ఉపాధ్యాయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యాహ్న భోజన నాణ్యత పెంచేందుకు ఇది సరైన పరిష్కారం కాదని, వంట ఏజెన్సీలకు బిల్లులు సకాలంలో చెల్లించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టాలని వారు సూచిస్తున్నారు.

లిప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై కొత్త మార్గదర్శకాలు.. టీచర్లకూ బాధ్యతలు...లి

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణకు సంబంధించి ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. వీటికి ప్రభుత్వ ఆమోదం లభించిన అనంతరం అమల్లోకి తీసుకురానున్నారు.

ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన నిర్వహణలో ప్రధాన బాధ్యత ప్రధానోపాధ్యాయుడిపైనే ఉండగా, ఇకపై ప్రతి రోజు ఒక ఉపాధ్యాయుడికి భోజన పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించేలా ప్రతిపాదించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కూడా సూచించారు.

ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తినా సంబంధిత విధుల్లో ఉన్న ఉపాధ్యాయుడే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరిగితే సంబంధిత ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు, సర్వీస్ రికార్డులో ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయాలని ప్రతిపాదించారు. ఇవి భవిష్యత్తులో ఇంక్రిమెంట్లు, పదోన్నతులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే వంటగది పరిశుభ్రత, పాత్రల శుభ్రత, తాగునీటి నాణ్యత వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. తాగునీరు కలుషితంగా ఉంటే సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసే విధానాన్ని కూడా పరిశీలిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలును మరింత పారదర్శకంగా చేయడానికి స్థానిక పేరెంట్స్ కమిటీలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్నారా లేదా అనే అంశాన్ని కూడా ఈ కమిటీలు పర్యవేక్షించనున్నాయి. అదేవిధంగా, పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టాలని అధికారులు యోచిస్తున్నారు. ప్రతి రోజు భోజన నాణ్యత, పరిశుభ్రత, పర్యవేక్షణ వివరాలను అందులో నమోదు చేయాల్సి ఉంటుంది. నిర్లక్ష్యం నిరూపితమైతే శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశముంది. అయితే ఈ ప్రతిపాదనలపై ఉపాధ్యాయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యాహ్న భోజన నాణ్యత పెంచేందుకు ఇది సరైన పరిష్కారం కాదని, వంట ఏజెన్సీలకు బిల్లులు సకాలంలో చెల్లించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టాలని వారు సూచిస్తున్నారు.




# న్యాయసేవలను గ్రామీణ స్థాయిలో చేరవేయాలి

**-పారా లీగల్ వాలంటీర్లతో జరిగిన సమావేశం పలు సూచనలు చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్**

భూపాలపల్లి జిల్లా జులై 04 (విజన్ ఆంధ్ర ) న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో పారా లీగల్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ మరియు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జె. జీవన్ కుమార్ పి.ఎల్.వి లకు పలు సూచనలు చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో న్యాయసేవలను ప్రతీ పౌరుడికి అందించడంలో పి.ఎల్.వి లు క్రియాశీలకంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.అఖిల, పి.ఎల్.వి లు మంగళపల్లి శ్రీనివాస్, రజిని, రామస్వామి, లక్ష్మి నారాయణ, నరేందర్, తిరుపతి, రమాదేవి, కిరణ్, అంజయ్య, సంపత్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు

# బాధితులను పరామర్శించిన న్యాయ వాది



బోథ్, జూలై 4. (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ లోని రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బోథ్ మండలానికి చెందిన పలువురు బాధితులను శనివారం న్యాయవాది పంద్రం శంకర్ పరామర్శించారు. బోథ్ మండలం లోని పిప్పల్దారి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బండారి స్వామి, నాగపూర్ గ్రామానికి చెందిన మాడవి లక్ష్మిబాయి, చింతగూడ గ్రామానికి చెందిన ఆత్రం రమేష్, పట్నాపూర్ ఆశ్రమ పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థి తొడసం అఖిల్ లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు, తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుంజల భాస్కర్ రెడ్డి, పట్నాపూర్ మాజీ సర్పంచ్ తొడసం గోపాల్ పటేల్, తొడసం నిలకాంత్, తొడసం విజయ్ కుమార్ తదితరులు కలరు.

# రోశయ్య జీవితం.....యువతకు ఆదర్శం

**- క్రమశిక్షణకు మారు పేరు కొనిజేటి రోశయ్య**

**- ఎంపీడీవో పద్మ,ఎంపీఓ రవీంద్ర ప్రసాద్**

కారేపల్లి,జులై4 (విజన్ ఆంధ్ర) :క్రమశిక్షణకు మారుపేరుగా ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించిన నేత మాజీ సీఎం కొనిజేటి రోశయ్య అని ఎంపీడీవో పద్మ,ఎంపీఓ మండల రవీంద్ర ప్రసాద్ లు కొనియాడారు. శనివారం రోశయ్య జయంతిని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో,ఎంపీఓలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేటి యువత రోశయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, అన్ని వర్గాల నాయకులకు ఆదరాభిమానాలు చొరగున్న గొప్ప నేత అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కుతుందని అన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసి అరుదైన గౌరవం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రమేష్,ఏపీఓ కోటేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్లు సురేందర్, ప్రశాంత్, కృష్ణ,జూనియర్ అసిస్టెంట్ నాగార్జున,అరుణ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పూర్తయిన బల్క్ భూముల నివేదికలు అందజేయాలి – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి జిల్లా జులై 04 (విజన్ ఆంధ్ర )జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బల్క్ భూములు, సర్వే, సాదా బైనామా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై భూపాలపల్లి నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పూర్తయిన బల్క్ భూములపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయిన భూములకు సంబంధించిన పూర్తి నివేదికలను సిద్ధం చేసి తనకు సమర్పించాలని సూచించారు. ఈ నివేదికలను తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం లో భాగంగా ఇప్పటివరకు ఇంటింటికీ 98 శాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. అలాగే, దీనికి సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియ కూడా 9 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా అంతే వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ?ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మదీనా మసీదులో ఎస్ ఐ ఆర్ అవగాహన



బూర్గంపాడు మండల ప్రతినిధి జులై 4 టవిజన్ ఆంధ్ర : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక రాజీవ్ నగర్ మదీనా మసీదులో ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది

మసీదులో నమాజ్ తరువాత జమీ జమీయత్ ఉలమా జిల్లా భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఒక ముఖ్యమైన ూ×= అవగాహన శిబిరం విజయవంతంగా మసీదులో నిర్వహించడం జరిగింది

హజరత్ మౌలానా అబ్దుల్ కరీం సాహెబ్ రషాది నాక్ బందీ దామత్ బకారత్వముల్ అలియా అధ్యక్షత వహించారు అలాగే మసీద్ ఇమామ్ మరియు ఖతిబ్ ఆఫీజ్ నయీమ్ సాబ్ సహాయం ప్రత్యేక శ్రద్ధ ఖుషి మరియు సహకారంతో అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది

ఈ సందర్భంగా ముఫితి మహమ్మద్ రఫిక్ రహమనీ సహాయబ్ ఖాజీన్ జమీయత్ ఉలుమా 2002 ఓటర్ల జాబితాలో పేర్లను ఎలా వెతకాలి అలాగే జుఅబఎవతీఫ్అశీఅ టశీతీఎ ను సరైన విధంగా ఎలా నింపాలని అనేక విషయాలను ఎంతో సులభంగా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు అదేవిధంగా ూ×= ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతపై ఆలోచన ఆత్మకంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పనితో మాత్రమే పరిమితం కాకుండా తమ కుటుంబ సభ్యులు బంధువులు పొరుగువారు మరియు సమాజంలో ఇతరులకు కూడా సహాయం చేయాలని సూచించారు ముఖ్యంగా వృద్ధులు నిరక్షరాస్యులు మరియు అవసరమైన వారికి మీరు రెండు ఓటర్లు జాబితాలో నిర్ణయం గుర్తించడం మరియు జుఅబఎవతీఫ్అశీఅ టశీతీఎ నింపడంలో సహకరించాలని చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో మదీనా మజీద్ కమిటీ నెంబర్లు మసీద్ సదర్ రహమత్ భాష జమీల్ అసద్ ఆలీ ఖలీల్ ముజఫర్ యూసుబ్ తదితరులు పాల్గొన్నారు

# నిస్వార్థ ప్రజా కళాకారుడు నాగన్నకు ఘన నివాళి

**-జగద్గిరిగుట్టలో సీపీఐ ఆధ్వర్యంలో సంతాప సభ**

**-ప్రజల కోసమే జీవితాన్ని అంకితం చేసిన అరుదైన కళాకారుడు: ఉమా మహేష్**



జగద్గిరిగుట్ట, జూలై 4 (విజన్ ఆంధ్ర): ప్రముఖ అరుణోదయ కళాకారుడు, ప్రజా గాయకుడు నాగన్న మృతికి సంతాపంగా శనివారం జగద్గిరిగుట్టలోని సీపీఐ కార్యాలయం వద్ద ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, తెలంగాణలోని ప్రతి పల్లెలో, ప్రతి ప్రజా ఉద్యమంలో, సామాజిక కార్యక్రమాల్లో వినిపించిన పాటల్లో నాగన్న గాత్రానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజల సమస్యలపై చైతన్యం కల్పించేందుకు జీవితాంతం తన గాత్రాన్ని అంకితం చేసిన ప్రజా కళాకారుడిగా ఆయన నిలిచిపోయారని కొనియాడారు.

డబ్బు, ఆస్తుల కోసం కాకుండా ప్రజల కోసమే నిస్వార్థంగా పాటలు పాడుతూ జీవితాన్ని అర్పించిన అరుదైన వ్యక్తి నాగన్న అని ఉమా మహేష్ పేర్కొన్నారు. కోరుకుంటే కోట్లాది రూపాయల సంపదను కూడబెట్టే అవకాశం ఉన్నప్పటికీ, ప్రజా సేవనే తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. నాగన్న మరణం ప్రజా ఉద్యమాలకు, సాంస్కృతిక రంగానికి, ప్రజాకళలకు తీరని లోటని పేర్కొంటూ, ఆయన పాటలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఉమా మహేష్ అన్నారు. ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, జర్నలిస్టు నాయకులు, కళాకారుడు దప్పు రామస్వామి, తొండ వెంకట్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్, సాయి, యువజన నాయకుడు కీర్తి, సీపీఐ నాయకులు జానకిరామ్, నారాయణ, శివారెడ్డి తదితరులు పాల్గొని నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

వెంకటాపురం జూలై 04 (విజన్ ఆంధ్ర): రెండున్నర ఏళ్ల క్రితం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలను పీహెచ్సీ నుండి 30 పడకల సిహెచ్ సిగా అప్గ్రేడ్ చేశామని పాలకులు చెబుతున్న సి హెచ్ సి కి సరిపడా వైద్యులను, మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైపల్యం చెందినట్లు అఖిలభారత మహిళా తంత్ర మహిళా సంఘం నాయకులు ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ... ఏజెన్సీ మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలను ముప్పై పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. వైద్యశాలకు ప్రతిరోజు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 200 మందికి పైగా రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. వారికి వైద్య సేవలు అందించడానికి సరిపడా వైద్యులు అందుబాటులో లేరు. ఒక వైద్యుడు తో వైద్య సేవలు అందిస్తున్నారు. మహిళల వైద్య చికిత్స కోసం గైనకాలజిస్ట్ అవసరమున్న ఇప్పటివరకు గైనకాలజిస్టు నియమించలేదు. ఎక్రే్స్, ఈసీజీ, వంటి సౌకర్యాలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృశ్య డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. దాంతో ప్రభుత్వ వైశాల్లో ఏజెన్సీ ప్రజలకు సరిపడా మందులు, వైద్యులను నియమించాలని లేనిపక్షంలో అఖిలభారత మహిళ తంత్ర మహిళా సంఘం తరఫున పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. బృందంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవేంద్ర, నాగలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు సాధన పెల్లి దేవి, మజా సుహాసిని, సునారికాని నిర్మల, నిమ్మకంటి స్రవంతి, సినిగిరి సత్యవతి, పుల్లరి యశోద, కురసం శారద, యాలం నాగమణి, రామోజీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు

# 10 లక్షలు ఇస్తే రూ.40 లక్షల బ్లాక్ మనీ



కల్లూరు, జులై 04(విజన్ అంధ్ర ) : నియోజక వర్గం లో రూ 10 లక్షలు ఇస్తే రూ.40 లక్షల బ్లాక్ మనీ ఇస్తామని ఆశ చూపించి అమాయకులను మోసం చేస్తున్న 12 మంది సభ్యులతో కూడిన ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ముఠాలోని ఓ సభ్యుడు బాధితులకు ఫోన్ చేసి,తన వద్ద రూ.2 కోట్ల బ్లాక్ మనీ ఉందని, దాన్ని వైట్‌గా మార్చుకోవాల్సి ఉందని చెబుతాడు. ఇందుకు రూ.10 లక్షలు ఇస్తే, ప్రతిగా రూ.40 లక్షలు ఇస్తానని నమ్మిస్తాడు.

బాధితుడు డబ్బులతో వచ్చిన తర్వాత, ఫేక్ నోట్లతో నింపిన బ్యాగ్‌ను తన అనుచరుడి ద్వారా అందజేస్తారు. అదే సమయంలో నకిలీ పోలీసుల వేషంలో వచ్చిన ముఠా సభ్యులు దాడి చేసి, దొంగనోట్ల వ్యాపారం చేస్తున్నారని, మోస్ట్ వాంటెడ్ నేరస్థులని బెదిరించి బాధితుడి వద్ద ఉన్న నగదును తీసుకుని పరారవుతారు. ఈ మోసానికి గురైన ప్రొద్దుటూరుకు చెందిన గంగాధర్‌రెడ్డి ఫిర్యాదుతో ఈ ముఠా బాగోతం వెలుగులోకి వచ్చింది. కేసులో మొత్తం 12 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.18 లక్షల నగదు, 16 మొబైల్ ఫోన్లు, నకిలీ పోలీసు యూనిఫాంలు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు .

# కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి

## ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో ఘటన



కల్లూరు, జులై 04(విజన్ అంధ్ర ) : ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణం లో జరిగిన సంఘటన. స్థానికుల వివరాలు ప్రకారం పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కొత్తపల్లి సీతారాములు ఆటో డ్రైవర్ శుక్రవారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో మద్యం మత్తులో తన ఒక్కగానొక్క కుమారుడు కొత్తపల్లి కిరణ్ కుమార్(30) ను దగ్గరలోని బెల్ట్ షాపుకు తీసుకువెళ్లి ఫుల్లుగా మద్యం తాగించి తిరిగి తన ఇంటికి తీసుకొచ్చి విచక్షణారహితంగా కొట్టి, తల వెనక భాగంపై బలమైన గాయం చేయడంతో విపరీతమైన రక్తస్రావంతో కిరణ్ కుమార్ కుప్పకూలిపోయాడు. కిరణ్ చనిపోయాడని నిర్ధారించుకున్న తండ్రి సీతారాములు తన ఆటోలో పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి హంతకుడిని గాలిపంపు చర్యలు చెపట్టారు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**-దుందిగల్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిసిన నాయకులు, ప్రజాప్రతినిధులు**

**-కాలనీల సమస్యలను వివరించి పరిష్కారానికి వినతి**

**-సానుకూలంగా స్పందించిన జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు**

**-శుభ కార్యక్రమాలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం**



దుందిగల్, జూలై 4 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ఉన్న ఆయన కార్యాలయంలో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు, మహిళలు తదితరులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీని కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర ప్రజా సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చి, వీటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, స్థానిక సమస్యలను దశలవారీగా పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న శుభ కార్యక్రమాలకు హాజరుకావాలని పలువురు నాయకులు, కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానించారు. అందుబాటులో ఉన్న మేరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాగర్ కు ఘన సన్మానం



వెంకటాపురం జూలై 04( విజన్ ఆంధ్ర) : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రము లోని రోడ్లు భవనాల అతిథి గృహ ఆవరణలో శనివారం నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గా ఎన్నికైన చిట్యాల సాగర్ కు వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాసం రమేష్ మాదిగఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలం లో మాదిగలకు గుర్తింపు ఇచ్చి పార్టీ పదవులు కల్పించిన కాంగ్రెస్ నాయకత్వానికి కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గ్రామీణ వైద్యుడు రాంబాబు, మాజీ ఎంపిటీసీ చిట్యాల అరుణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాసం మహేష్, నరసింహారావు, రవీందర్, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

## ప్రగతి నగర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసిన కాంగ్రెస్ నాయకులు -- భూపతిరెడ్డి



కుత్బుల్లాపూర్, జూలై 4 (విజన్ ఆంధ్ర): భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ డివిజన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు దేశభక్తి, త్యాగం, ధైర్యసాహసాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రగతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, బండారు లేఔట్ డివిజన్ అధ్యక్షుడు వరగాని వాసు, నిజాంపేట్ డివిజన్ అధ్యక్షుడు కోటపాటి మురళి, సీనియర్ నాయకులు తులసిదాస్, గూడూరు మురళీకృష్ణ, డా. మద్ది నారాయణరెడ్డి, బత్తుల చిరంజీవి, ప్రశాంత్ రెడ్డి, దాసరి మహేష్, పుచ్చకాయల సాంబశివరావు, పాటిబండ్ల హరిష్, వీరయ్య తదితరులు పాల్గొని అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళు లర్పించారు.

# కొండగట్టు అంజన్న చెంత కరీంనగర్ రీజినల్ విజిలెన్స్ ఎస్పీ జి. బస్వారెడ్డి ప్రత్యేక పూజలు

మల్యాల, జూలై 04 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని కరీంనగర్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి. బస్వారెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎస్పీ బస్వారెడ్డికి దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామివారి శేషవస్త్రాన్ని అందించి, వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పర్యవేక్షకులు సునీల్, చంద్రశేఖర్, స్థానిక ఎస్సై సందీప్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదలపై మండల స్థాయి సమీక్ష సమావేశం

వెంకటాపురం జూలై 04 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా,వెంకటాపురం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గోదావరి వరదలపై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి సంజీవ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై, ఆగస్టు నెలల్లో గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి విపత్తునైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రాణనష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా, వరదల కారణంగా అవసరమైన ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో తహసీల్దార్ వేణుగోపాల్ , ఎంపీడీవో శ్రీ ప్రవీణ్ కుమార్ , ఎంపీఓ బి. నారాయణ , పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత

**- సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ**

మల్హర్, జూలై 04 విజన్ ఆంధ్ర :మండలంలోని కొయ్యూరు గ్రామంలో శనివారం నిర్వహించిన ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమంలో కొయ్యూరు గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికీ ఎస్ఐఆర్ సర్వే మరియు ఓటు నమోదు ప్రక్రియపై ఆమె అవగాహన కల్పించారు. సమాజంలో ఓటు హక్కును కలిగి ఉండటం, దానిని వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను అందించి, కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. గతంలో నమోదైన ఓటరు కార్డులలో ఏవైనా తప్పులు లేదా సమస్యలు ఉంటే, వాటిని సరిచేయడానికి బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ ఎడ్ల సరిత, బీఎల్ఏ వేల్పుల మహేందర్, మాజీ ఉపసర్పంచ్ కొండూరి మమత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-గాజులరామారంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి**

**-అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**-మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న పున్నారెడ్డి**

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు**



కుత్బుల్లాపూర్, జూలై 4 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గాజులరామారం డివిజన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీపీ నగర్ స్లమ్ డ్వాక్రా అధ్యక్షురాలు వాణి, సుజాత, డ్వాక్రా సభ్యులు, కాలనీల మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐని కలిసిన సర్పంచ్ గడ్డం క్రాంతి



**- ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

మల్హర్, జూలై 04 విజన్ ఆంధ్ర : మలహార్ మండలం కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ఓ) మహేందర్‌ను చిన్నతుండ్ల గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి రణదేవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ఓకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎడ్లపల్లి ఉపసర్పంచ్ వేల్పుల రమేష్, వల్లెంకుంట మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం ప్రేమ్ కుమార్, తడిచెర్ల బూత్ అధ్యక్షులు శ్రీను మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భూపాలపల్లిని కమ్మేసిన మద్యం సిండికేట్ దోపిడీ,ప్రేక్షక పాత్రలో ఎక్సైజ్ శాఖ

భూపాలపల్లి జిల్లా జులై 04 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో మద్యం సిండికేట్ దందా. రోజురోజుకు బెల్టు షాపులు దోపిడీకి పాల్పడుతున్నాయి. ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖల నిఘా కొరవడంతో మద్యం సిండికేట్ వ్యాపారం యథేచ్ఛగా ఆటోల్లో మద్యం ను సరఫరా చేస్తోంది. చూసి చూడనట్లు గా పోలీస్ లు ఎక్సైజ్ శాఖ.నెలకు 1-2 సార్లు ఎక్సైజ్ శాఖ దాడులు చేస్తుంది. 20-30 బాటిళ్లు సీజ్ చేసి ఫోటోలు తీసుకుని అంగామా చేసి దులుపుకుంటుంది. ఎవర్నో ఒకర్ని పట్టుకోవాలని అనామకున్ని పట్టుకొని కేసులు పెడతారు. ఎక్కువగా నడిచే బెల్టు షాపుల్లోంచి మామూళ్లు వస్తాయి కాబట్టి వాటిని ముట్టుకోరు. మొన్న ఈ మధ్యే అనేక ఆక్సిడెంట్ లకు కారణం భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం తాగి నడపడం వలనే ప్రమాదం జరిగింది అని నిర్ధారణ జరిగిన బెల్టు షాపుల మద్యం దందా మాత్రం ఆగడం లేదు. కానీ సిండికేట్ వ్యాపురుల గోడౌన్లు మాత్రం పట్టుబడడం లేదు. “దాడి చేసే ముందే సమాచారం లీక్ అవుతుంది. మిగిలిన సరుకు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు” అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

యువత, కుటుంబాలు చితికిపోతున్నాయి

సిండికేట్ దందాతో యువత మద్యానికి బానిసవుతోంది. రోడ్డు ప్రమాదాలు, గొడవలు, చోరీలు పెరిగాయి. అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

జిల్లా న్యా, ఎక్సైజ్ శాఖ జాయింట్ కమీషనర్ వెంటనే స్పందించి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భూపాలపల్లి మొత్తం మద్యం మాఫియా అడ్డాగా మారుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కొండ రాజమ్మను సన్మానించిన గడ్డం క్రాంతి

**సర్పంచుల ఫోరం అధ్యక్షురాలుగా ఎన్నికవడం పట్ల హర్షం**



మల్హర్, జూలై 04 విజన్ ఆంధ్ర : ఇటీవల మలహార్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొయ్యూర్ గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ ను పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. శనివారం ఆమె నివాసంలో చిన్నతూండ్ల సర్పంచ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి రణదేవ్ మరియు ఎడ్లపల్లి ఉప సర్పంచ్ వేల్పుల రమేష్ లు ఆమెకు శాలువా కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజమ్మ నాయకత్వంలో మండలంలోని సర్పంచులందరి సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి ఆమె శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలిగా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో కొయ్యూర్ మాజీ ఉప సర్పంచ్ కొండూరు మమత, వల్లెంకుంట గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు, వార్డ్ సభ్యులు గడ్డం ప్రేమ్ కుమార్, తాడిచెర్ల యూత్ అధ్యక్షులు మేనం శ్రీనుతో పాటు పలువురు యువనాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీబీజీ రామ్‌జీ పథకం రద్దు చేయాలి

**వీబీజీ రామ్‌జీ పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచొద్దు**

**గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి**

**ఉపాధి హామీపై కేంద్ర నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్**



షాద్‌నగర్, విజన్ ఆంధ్ర జూలై 4: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వీబీజీ రామ్‌జీ--2026 పథకాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, షాద్‌నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఫరూక్‌నగర్ మండలం చించోడు గ్రామ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేలా కేంద్ర ప్రభుత్వం వరుస మార్పులు చేస్తోందని ఆరోపించారు. బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, కొత్త నిబంధనలు అమలు చేయడం వల్ల గ్రామీణ పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు అందించేదని, ప్రస్తుతం 60:40 నిష్పత్తిని అమలు చేయడం వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. దీంతో ఉపాధి హామీ పథకం అమలుకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు, వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల సంఘం అధ్యక్షుడు రత్నం, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రోశయ్య సేవలు చిరస్మరణీయం

**- కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ)**

కారేపల్లి,జులై 4(విజన్ ఆంధ్ర) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు చిరస్మరణీయమని కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ) అన్నారు.రోశయ్య జయంతి సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజా సంక్షేమం,ఆర్థిక క్రమశిక్షణ,పారదర్శక పరిపాలనకు ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.నిజాయితీ,నిబద్ధతతో జీవితాంతం సేవ చేసిన మహానేతగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యమ్మ, కార్యదర్శి నెహ్రూ,వార్డు మెంబర్లు,మేకల కుమార్,రావుల రాజశేఖర్, విజయ్,ఆదేర్ల.అంజయ్య,ఎస్.కె సర్దార్, రాధా,తదితరులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న విశ్రాంత ప్రధానోపాధ్యుడు



బోథ్, జులై 4. (విజన్ ఆంధ్ర): మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యుడు లాడేవారు గంగాధర్ తన ఉదారతను చాటుకున్నాడు. సక్కులవాడ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ పాఠశాల సిబ్బందితో పాటు గ్రామస్థులు అభినందించారు. గంగాధర్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు సైతం ఎన్నో సామాజిక కార్యక్రమాలకు తన చేయూతను అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అడప నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల మహేందర్, సంగు స్వామి. నైతం దేవుదాస్ గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల మేరకే నడవాలి

**- మండల విద్యాధికారి పురన్ దాస్**

చేవెళ్ల, జూలై 04 (విజన్ ఆంధ్ర): ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని, పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తప్పవు అని మండల విద్యాధికారి హెచ్చరించారు. శనివారం మండల విద్యాధికారి పురన్ దాస్ ఆదేశాల మేరకు సీఆర్పీలు కృష్ణ, శ్రీనివాస్ మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఇటీవల "విజన్ ఆంధ్ర" పత్రికలో ప్రచురితమైన కథనం నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనిఖీల్లో పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాల విక్రయాలు జరుగుతున్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వులను ప్రతి ప్రైవేట్ పాఠశాల తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# స్వామి వివేకానంద బోధనలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**- డా. మల్గారి వైభవ్ రెడ్డి**

**- చేవెళ్లలో స్వామి వివేకానంద వర్ధంతి**

**- నివాళులు అర్పించిన బిజెపి నేతలు**



చేవెళ్ల, జూలై 04 (విజన్ ఆంధ్ర): లేవండి.. మేల్కొనండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అనే స్వామి వివేకానంద సందేశాన్ని ప్రతి యువకుడు జీవిత లక్ష్యంగా స్వీకరించాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... యువతకు స్ఫూర్తి ప్రదాతగా, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానంద బోధనలను యువత స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి, సేవాభావం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. యువశక్తే దేశ నిర్మాణానికి పునాదిగా నిలుస్తుందని, వివేకానంద ఆశయాలను ఆచరణలో పెడితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం అనంత్ రెడ్డి మాట్లాడుతూ... స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడిచి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, బిజెపి, బిజెవైఎం నాయకులు వెంకటేష్ పాగ, చీర శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, కాసుల నాగరాజు, శివ కుమార్ గౌడ్, పీసరి శ్రీకాంత్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, జయసింహ రెడ్డి, వద్దే గణేష్, చాకలి శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అక్షయ్, మహేందర్, కరికే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 'అవ్వ నీకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాం' చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి

మందమర్రి, జూలై 4 (విజన్ ఆంధ్ర) : ఇటీవల కురుస్తున్న వర్షాలకు కుంగిన వృద్ధురాలి భూదమ్మ ఇంటిని శనివారం క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి – రాజా రమేష్ పరిశీలించారు. స్థానిక 17 వ వార్డు లోని వృద్ధురాలి ఇంటికి వెళ్లి 'అవ్వ నీకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాం' అంటూ ధైర్యాన్ని ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఇంకా ఎవరైనా ఇలాంటి సమస్యలతో ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# పీఆర్సీతో పాటు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**– గణపురం సురధీర్**

చేవెళ్ల, జూలై 04 (విజన్ ఆంధ్ర): పీఆర్సీతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర కార్యదర్శి గణపురం సురధీర్ అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్లకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించగా.. చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్యకు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ-కుబేరులో నిలిచిపోయిన బిల్లులన్నింటినీ చెల్లించాలని, డీఎస్సీ – 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉపాధ్యాయినీలకు సమ్మె కాలపు వేతనాలు మంజూరు చేస్తూ ఎంటీఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూలై 14న జిల్లా కేంద్రాల్లో, జూలై 24న రాష్ట్ర స్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సురధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మోర లక్ష్మణ్, మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె. శ్రీకాంత్, దయాకర్ రెడ్డి, హరిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో రేవంత్ ప్రభుత్వం విఫలం: యూఎస్ఎఫ్ఐ

-ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్

-రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని పిలుపు

-ఆరు గ్యారంటీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపణ

-రూ.4 వేల పింఛన్ సహా కీలక హామీలు నెరవేరలేదని విమర్శ

-ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరిక

-లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం



కుత్బుల్లాపూర్, జూలై 4 (విజన్ ఆంధ్ర): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ విమర్శించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బాధ్యతలు చేపట్టి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రధాన హామీల అమలులో ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఆరోపించారు. రైతు భరోసా కింద రూ.15 వేల ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగ భృతి రూ.4 వేల చెల్లింపు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు, రూ.4 వేల సామాజిక పింఛన్ వంటి హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మినహా మిగిలిన హామీల అమలు ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. సర్వర్ సమస్యలు, నిధుల కొరత వంటి కారణాలు చూపుతూ ప్రభుత్వం ప్రజలను నిరాశపరుస్తోందని విమర్శించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు ప్రభుత్వ హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**యూఎస్ఎఫ్ఐ ప్రధాన డిమాండ్లు:**

ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను చెల్లించాలి చెప్పారు. నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలి తెలియజేశారు. హామీల అమలులో జాప్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎం. చంద్రకాంత్ హెచ్చరించారు.

# ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**-బూత్ నెం. 527లో ఎస్ఐఆర్ ఫారమ్‌ల పంపిణీ**
**-బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**
**-గడువులోగా ఫారమ్‌లు, ధ్రువపత్రాలు సమర్పించాలని సూచన**
**-అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పిలుపు**

కుత్బుల్లాపూర్, జులై 4 (విజన్ ఆంధ్ర): భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ పట్టణంలోని బూత్ నెం. 527 పరిధిలో ఓటర్లకు అవసరమైన దరఖాస్తు ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి వేముల రమేష్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం, బూత్ లెవల్ ఏజెంట్ భాగ్యలక్ష్మి, బీజేపీ సీనియర్ నాయకుడు మనీష్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఓటర్లు అవసరమైన ఫారమ్‌లను పూర్తిగా నింపి, సంబంధిత ధ్రువపత్రాలతో కలిసి నిర్దేశిత గడువులోగా బూత్ లెవల్ అధికారికి (బీఎల్ఓ) సమర్పించాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు, పేరు లేదా చిరునామా మార్పు, వ్యక్తిగత వివరాల సవరణ వంటి అవసరాల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదై ఉండేలా చూసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# స్వామి వివేకానంద బోధనలను యువత జీవిత స్ఫూర్తిగా మలుచుకోవాలి

దేవర సమత వెంకట్ రెడ్డి

చేవెళ్ల, జూలై 04 (విజన్ ఆంధ్ర): యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు చిరస్థాయి మార్గదర్శకాలుగా నిలుస్తాయని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్ల పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత, ప్రతి చిన్నారికి విద్య, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగడం, సమాజంలో పరస్పర గౌరవం, ఐకమత్యం, సేవాభావం వంటి విలువలను ఆచరించడం ద్వారానే ఆయన ఆశయాలు సాకారమవుతాయని పేర్కొన్నారు. "మన ఊరు – మన బాధ్యత" అనే భావనతో ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.. ప్రజలందరి సహకారంతో చేవెళ్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దగలమని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బండారి శైలజఆగిరెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సొసైటీ సొసైటీ డైరెక్టర్ పాటి దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# చాకలి ఎస్సీ సాధన మహాసభ కరపత్రం ఆవిష్కరణ



యాదాద్రి జులై 04 వలిగొండ (విజన్ ఆంధ్ర) జులై 06న హైదరాబాదులోని బైరమల్ గూడా కేకే గార్డెన్స్ లో జరగనున్న చాకలి ఎస్సీ సాధన సమితి 9వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి రజక కులస్తులకు పిలుపునిచ్చారు శనివారం భువనగిరి పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఎస్సీ సాధన సమితి 9వ వార్షికోత్సవ మహాసభ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆవిష్కరించారు ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రజకుల సంక్షేమం కోసం రజక ఫెడరేషన్ కు రూ 9 వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రమాదాల్లో చనిపోయిన వారికి రూ 5 లక్షల బీమా అందించాలని ఆమె కోరారు భారతదేశంలో 18 రాష్ట్రాలలో మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో చాకలి కులస్తులు ఎస్సీ జాబితాలో ఉన్నారని అదేవిధంగా తెలంగాణలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య నాయకులు అమనగంటి మల్లేశం బాలరాజు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

**- తపస్ మండల అధ్యక్షుడు సత్యకుమార్..**

పెద్ద శంకరంపేట్, జూలై 4: విజన్ ఆంధ్ర : ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల అధ్యక్షుడు సత్యకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం తపస్ ఆధ్వర్యంలో శంకరంపేట–అ మండల ఎమ్మార్వోకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఉపాధ్యాయ, ఉద్యోగుల ఇతర పెండింగ్ సమస్యలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షులు నందయ్య గారి సచిన్ కుమార్, గౌరవాధ్యక్షుడు కాన్సిరాం, కోశాధికారి లక్ష్మణ్, మహిళా కార్యదర్శులు అనురాధ, సంపూర్ణ, ప్రతిభ, కార్యదర్శులు బి. శ్రీనివాస్, ఉదయ్ కుమార్, సాయికుమార్, శ్రీకృష్ణ, జిల్లా కార్యదర్శి జి. రవి తదితరులు పాల్గొన్నారు..

# దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తి యువతకు స్ఫూర్తిదాయకం: బీజేపీ నాయకులు



చేవెళ్ల, జులై 04 (విజన్ ఆంధ్ర) : దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం తెలంగాణ సమాజానికి మార్గదర్శకం అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు అనంత్ రెడ్డి, డా. మల్లారెడ్డి వైభవ్ రెడ్డి అన్నారు. శనివారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఆయన చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించిన ఆయన పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు. దేశభక్తి, ధైర్యం, న్యాయం కోసం అంకితభావంతో జీవించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు ప్రజాస్వామ్య విలువలు బలపడుతున్నాయని అన్నారు. దొడ్డి కొమురయ్య వంటి మహనీయులను స్మరించుకోవడం ద్వారా సమాజంలో దేశభక్తి, సేవాభావం మరింత పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెద్దోళ్ల దయాకర్, పత్తి సత్యనారాయణ, జయసింహారెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే గణేష్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, కరికే మాణిక్యం, జగదీశ్వర్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్



భూపాలపల్లి జిల్లా జులై 04 ( విజన్ ఆంధ్ర ) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి వేడుకలు స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి కుమార్ పాల్గొని ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణలో నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఆనాటి అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దొడ్డి కొమరయ్య ఆశయాలను నేటి తరం కొనసాగించాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, నాయకులు గోలి లావణ్య, గంప శ్రావణి, ఉల్లేరావు బన్నీ, పీక రవి, పోతుగంటి స్వప్న, సుభద్ర, శ్రీలత, మట్టి నాగమణి, గణేష్, దొగ్గల చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లలో తనిఖీలు చేపట్టిన మున్సిపల్ యంత్రాంగం...

బోధన్, జులై04 (విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం బోధన్ పట్టణంలోని పలు హోటళ్లు , బేకరీలలలో మున్సిపల్ యంత్రాగం ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. పరిశుభ్రత, నిబంధనలు పాటించని గాయత్రి టిఫిన్ సెంటర్, అరోమా హోటల్, గణేష్ ఇడ్లీ సెంటర్, ఏషియన్ బేకరీలకు 500 రూపాయలు, బావార్చి హోటల్ 1000 రూపాయల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ హోటళ్లలో పరిశుభ్రత పాటించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్, దత్తా రావు పాల్గొన్నారు.



# నిరుపేద ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక సహాయం

## చేసిన రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పిర్యా నాయక్

మెదక్ /రేగోడ్ జూలై 04(విజన్ ఆంధ్ర) : రేగోడ్ మండలంలోని సంగమేశ్వర్ తాండలోని కేలుత్ బుద్ధి బాయి సేవ్య నాయక్ కూతురు పెళ్ళికి శనివారం నాడు రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పిర్యా నాయక్ 5,000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ ద్వారా రేగోడ్ మండల పెద ప్రజలకు సేవ చేయడం జరుగుతుందని అన్నారు. సమాజ సేవ చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు, ట్రెజరర్ మఠం శివరాజయ్య స్వామి,సీనియర్ సభ్యులు శివాజీ రావు,సంగమేశ్వర్ తాండ గ్రామ సర్పంచ్ సక్కు బాయి పిర్యా నాయక్, ఉప సర్పంచ్ బొప్యా నాయక్,శంకర్ నాయక్,వి.లక్ష్మణ్ నాయక్,దుర్గ నాయక్,కే.సంతోష్ నాయక్,మోహన్,నర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యం వద్దు.

## పేర్కొన్న ఈఆర్వో బి. రాహుల్.

## అశ్వాపురంలో బీఎల్వోలు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం.

అశ్వాపురం, జూలై 4. విజన్ ఆంధ్ర: ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం బీఎల్వోలు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ "ఎన్యుమరేషన్ ఫారాలు పూరించే సమయంలో ఓటర్ల పూర్తి వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. అవసరమైన పత్రాలైన ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేయాలని తెలియజేశారు.

ఓటర్ల జాబితాలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ పూర్తి సమాచారాన్ని సేకరించాలని బీఎల్వోలకు సూచించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యప్రకాశ్, ఎంపీడీవో ముత్యాలరావు, ఎన్నికల డీటీ అనూష, బీఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మాగనూరులో జోరుగా పేకాట..!

## - మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో యథేచ్ఛగా జూదం

## - రోజూ లక్షల్లో లావాదేవీలు..

మాగనూరు మండలం జులై 4 (విజన్ ఆంధ్ర) మాగనూరు మండల కేంద్రంతో పాటు మందిపాల్, ఉజ్జెలి, నేదుగం, పెగడబండ తదితర గ్రామాల్లో పేకాట స్థావరాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజూ లక్షల రూపాయల మేర జూదం జరుగుతున్నప్పటికీ పోలీసులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శిస్తున్నారు. మాగనూరు మండలంలోని పలు గ్రామాల్లో బహిరంగంగానే పేకాట నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రోజూ పెద్ద మొత్తంలో నగదు చేతులు మారుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేకాట కారణంగా యువతతో పాటు పలువురు కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, అక్రమ జూదాన్ని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దాడులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# మారెళ్లపాడు లిఫ్ట్ పనులను పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు

## -ఆగస్టు నెలాఖరులోగా తుమ్మల చెరువుకు నీరు అందించాలని అధికారులకు సూచన.



అశ్వాపురం, జూలై 4. విజన్ ఆంధ్ర : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించి, ఇరిగేషన్ ఏఈతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేసి, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆగస్టు నెలాఖరులోగా తుమ్మలచెరువు కు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే రైతులకు సకాలంలో సాగునీరు అందడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి పెరిగి రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వివరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, వూసా అనిల్ కుమార్, సర్పంచులు సబ్కా పిచ్చయ్య, కొండ్రు సోమయ్య (బీఆర్ఎస్), ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్ (బీఆర్ఎస్), బొబ్బల నాగేష్, ఎస్కే ఖదీర్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, రావులపల్లి నరసింహారావు, రైతులు తంగెళ్ల భద్రయ్య, గంగయ్య, పోడియం ప్రసాద్, కృష్ణమూర్తి, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరవీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి

## -నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ పలువురు నాయకులు



తాండూరు, జూలై 4 (విజన్ ఆంధ్ర): అమరవీరుడు దొడ్డి కమరయ్య వర్ధంతిని తాండూర్ లో ఘనంగా నిర్వహించారు. శనివారం అమరవీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి పురస్కరించుకుని వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొని అమర వీరుడు దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమర వీరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమరయ్య గారు భూస్వామ్య దోపిడీ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి రైతుల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించారని అన్నారు.

ఆయన త్యాగం తెలంగాణ ప్రజల్లో స్వేచ్ఛా స్ఫూర్తిని నింపడమే కాకుండా, సామాజిక న్యాయం కోసం జరిగిన ఉద్యమాలకు చిరస్థాయిగా స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య గారి ఆశయాలను స్మరిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, పలువురు నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రీనివాస్



మల్యాల, జూలై 04 (విజన్ ఆంధ్ర) : మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, అవుట్ పేషెంట్ విభాగం పనితీరు, ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలు మరియు సిబ్బందికి సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్లను ఆయన స్వయంగా తనిఖీ చేశారు.

?ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎల్లప్పుడూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, మందుల కొరత రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రకాష్ నాయక్, డాక్టర్ మౌనికతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బోధన్ ఎక్సయిజ్ కార్యాలయం ఎదుట నిరసన...

## కల్లు దుకాణం యజమానిపై చర్యలు తీసుకోవాలి..

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి...



బోధన్, జులై 04(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట శనివారం బాధిత కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. బోధన్ పట్టణ శివారు నర్సాపూర్ గేట్ వద్ద ఉన్న అక్రమ కల్లు దుకాణంలో కల్లు తీసుకుని దాంట్లో మద్యం కలుపుకొని తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన విఠల్ (47) అతడి స్నేహితుడు లక్ష్మణ్ లు కలిసి శుక్రవారం సాయంత్రం కల్లులో మద్యం కలుపుకొని తాగారు. తాగిన కొద్దిసేపటికి విట్టల్ అక్కడికక్కడే మృతి చెందగా, లక్ష్మణ్ అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎక్సయిజ్ కార్యాలయం ముట్టడించి నిరసన తెలిపారు. కల్లు దుకాణం యజమానిపై చర్యలు తీసుకుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా శంకర్‌పల్లి మాజీ ఎంపీటీసీ ఎండి జైనుల్లావుద్దీన్ (ఎజాస్)

శంకర్‌పల్లి: జూలై 4 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన శంకర్‌పల్లి మాజీ ఎంపీటీసీ ఎండి జైనుల్లావుద్దీన్ (ఎజాస్) చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పామెన భీమ్ భరత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ లను శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎజాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎజాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కృష్ణారెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి...

**సీఎండీ కె.వరుణ్ రెడ్డి..**

బోధన్, జులై 04(విజన్ ఆంధ్ర) : వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ సీఎండీ కె.వరుణ్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం బోధన్ డివిజన్ పరిధిలోని బోధన్ టౌన్ 1 సెక్షన్ కార్యాలయం, సబ్ స్టేషన్, బోధన్ డివిజన్ కార్యాలయం, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాలను సీఎండీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడానికి అధికారులు కృషి చేయాలని, వినియోగదారుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులకు అవగాహనా కల్పించాలని, అలాగే సిబ్బంది కూడా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ పరికరాలు, ఎర్త్ రాడ్ లు, చేతి గ్లౌజ్ లు, టెస్టర్ లు తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. బోధన్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్నారని ప్రశంశించారు. ఆయన వెంట నిజామాబాద్ ఎస్ఈ పీవీ రాజేశ్వర్ రావు, బోధన్ డిఈ మొహమ్మద్ ముక్తార్, డి.ఈ.ఎంఆర్ టి, కన్స్ట్రక్షన్ వెంకటరమణ, అధికారులు భాస్కర్, స్వామీ, నగేష్ కుమార్, ప్రభాకర్, తోట రాజశేఖర్, నాయిని కృష్ణ, కళ్యాణ్, శివాజీ, గణేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవే పడాల వెంకటస్వామి జీవిత ధ్యేయం

## – ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, జూలై 4 (విజన్ ఆంధ్ర) : ప్రజాసేవనే పరమ ధర్మంగా భావించి జీవితాంతం ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడు పడాల వెంకటస్వామి అని, వారి సేవలు, ఆశయాలు చేవెళ్ల ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం పడాల వెంకటస్వామి దశదినకర్మ, ఆయన సతీమణి పడాల యాదమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో నిబద్ధత, నిజాయితీ, సేవాభావానికి పడాల వెంకటస్వామి ప్రతీకగా నిలిచారని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా చిరస్మరణీయులని పేర్కొన్నారు. జడ్పీటీసీ, ఎంపీపీగా పడాల యాదమ్మ కూడా మానవీయతతో ప్రజలకు విశేష సేవలందించి అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగడమే వారికి అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఇద్దరి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## - ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఛైర్ పర్సన్ నాయిని లహరీ నవీన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూలై 4 (విజన్ ఆంధ్ర ) : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఛైర్ పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు రాకుండా ఉండేందుకు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని కోరారు. చిన్ననాటి నుండే విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని వాటి సాధన కొరకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థుల అభివృద్ధికి తమ ఫౌండేషన్ ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తుందన్నారు. భవిష్యత్తులో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలన్ రమాదేవి, ఉపసర్పంచ్ బండే కుమార్, వార్డు సభ్యులు, ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఐటీడీఏ ద్వారా శిక్షణ



కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 4 (విజన్ ఆంధ్ర) : కాటారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఈ శిక్షణలో హోటల్ మేనేజ్‌మెంట్, సోలార్ పంపు టెక్నీషియన్, రిటైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌తో పాటు కంప్యూటర్స్, ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్ వంటి కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్లు కాటారం యూత్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. అర్హులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 6303448760 నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు.

# జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా, విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**

**- 27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**



**భువనగిరి :** స్థానిక భువనగిరి పట్టణ కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ అధ్యక్షతన వామపక్ష విద్యార్థి సంఘాల జూలై 10 బంద్ సన్నాహక సమావేశం జరిగింది. రాష్ట్రంలో, దేశంలో విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ, విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాలు,యూనిఫాంల బలవంతపు అమ్మకాలు, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలను నిర్వీర్యం చేయడం, విద్యారంగానికి బడ్జెట్‌ను తగ్గించడం వంటి చర్యలు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయి.

ఈ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మీడియాతో మాట్లాడుతూ 27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనీ, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను వెంటనే మానుకోవాలనీ, ప్రభుత్వ విద్యకు తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ, అన్ని ఖాళీ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి కఠిన నియంత్రణలు అమలు చేయాలనీ,పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలను నిలిపివేయాలనీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించాలనీ, పెండింగ్ లో ఉన్న 7 వేల కోట్ల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలనీ, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, మధ్యాహ్నం భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్ వంటివి అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు.

ప్రజాస్వామ్య, లౌకిక, శాస్త్రీయ విద్యను కాపాడుకోవడానికి, విద్యాహక్కును పరిరక్షించుకోవడానికి ప్రతీ విద్యార్థి జూలై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగస్వామి కావాలనీ, ఈ బంద్‌ను విజయవంతం చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కందుల మధు ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, ఈర్ల రాహుల్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుట్టాల ఉదయ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దు - పర్యావరణమే ముద్దు"

**-ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి**
**. సత్యశోధక్ పాఠశాలలో ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన:**
**గోడపత్రులు ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య**



నిజామాబాద్ జులై04 :( విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో జాతీయ హరిత దళం (ఎన్‌జీసీ) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.

పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, "ప్లాస్టిక్ కాలుష్యం నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన పర్యావరణ సంక్షోభం. ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ సంచులు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తూ జీవవైవిధ్యానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. "షాపింగ్‌కు వెళ్లేటప్పుడు గుడ్డ సంచులు, కాగితపు సంచులను తప్పనిసరిగా వాడాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని,. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులే మార్పుకు నాంది పలకాలి" అని సూచించారు. అనంతరం ప్లాస్టిక్ నియంత్రణ, దాని దుష్ప్రభావాలపై రూపొందించిన అవగాహన గోడపత్రులను ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌జీసీ ఇన్‌చార్జి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రోశయ్య సేవలు చిరస్మరణీయం

## . . . మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

నిజామాబాద్ జులై04:( విజన్ ఆంధ్ర) :దివంగత మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ రోశయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో శనివారం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పాల్గొని రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ ప్రజా జీవితంలో నిబద్ధత, నిరాడంబరత, నిజాయితీకి స్వర్గీయ రోశయ్య ఆదర్శప్రాయమైన నాయకుడని అన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, వివిధ శాఖల్లో మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా సేవలందించిన ఘనత రోశయ్యదేనని కొనియాడారు. రాజకీయాలకు విలువలు తీసుకొచ్చిన నాయకుడిగా, పరిపాలనలో తనదైన ముద్ర వేసిన మహానీయుడిగా ఆయన ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, నాయకులు కె.వి.పి. రామచందర్ రావు, ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్యే దానం నాగేందర్, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత, కోలేటి దామోదర్, తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



మక్తల్ , జులై 4 విజన్ ఆంధ్ర : నారాయణపేట జిల్లా మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు .మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మక్తల్, మాగనూర్, కృష్ణ, నర్వ, ఊట్కూర్ మండలాలతో పాటు మక్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులను పార్టీ అధిష్టానం ప్రకటించింది .మక్తల్ పట్టణ అధ్యక్షుడిగా బోయ రవికుమార్ ను కొనసాగిస్తూ మరోసారి అవకాశం కల్పించారు. నర్వ మండల అధ్యక్షుడిగా బీసం చెన్నయ్య సాగర్ ను మరోసారి కొనసాగిస్తూ అవకాశం కల్పించారు.ఊట్కూర్ మండల అధ్యక్షుడిగా మాజీ జెడ్పిటిసి సూర్య ప్రకాష్ రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షుడిగా పారేవుల శివరాంరెడ్డి, కృష్ణా మండల అధ్యక్షుడిగా మాలిపటేల్ విజయ్ గౌడ్ లను నియమించగా మక్తల్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ ను నియమించారు. మక్తల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ప్రస్తుతం గుడిగండ్ల గ్రామ సర్పంచ్ గా కొనసాగుతుండగా గతంలో ఎంపీటీసీ సభ్యుడిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ తనను మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీచేసింది అన్నారు. తన నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు పాటుపడతానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక నాయకులకు శ్రీనివాస్ గౌడ్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# గద్వాల ఎమ్మెల్యే ఇరవై ఏండ్ల రాజకీయం జీవిత ప్రస్థానం

**- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని సన్మానించిన - మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు**

గద్వాల జూలై 04 (విజన్ ఆంధ్ర బ్యూరో) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాను గద్వాల మండల జడ్పిటిసిగా ఎన్నికై 20 ఏళ్లు ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ప్రజా జీవితంలో కొనసాగుతూ రెండుసార్లు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా గద్వాల మండలం జడ్పిటిసి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, సర్పంచ్ డి. ఆర్ విజయ్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, కురుమన్న, పూడూర్ చిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాదు బస్టాండ్ రద్దీని ఆసరాగా చేసుకుని మహిళల మెడలోని బంగారు గొలుసులు, పర్సులు చోరీ చేస్తున్న దొంగల ముఠా గుట్టు రట్టు

నిజామాబాదు ఘరానా నిందితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన శ్రీ. బి. ప్రకాష్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, నిజామాబాదు, బస్సు స్టాండ్లలో బస్సు ఎక్కే వయసు పై బడిన మహిళల మెడ లలో, బ్యాగు లలో నుండి బంగారు గొలుసుల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్ -- రూ. లక్షల విలువైన బంగారం, కారు స్వాధీనం.
దర్యాప్తు అదికారుల పేర్లు:
శ్రీ కే.శ్రీకాంత్, ఎస్.ఐ పిఎస్ నవీపేట్.

నిందితుల వివరాలు :

ఖతీజా బేగం (67), భర్త షేక్ బషీర్, నివాసం: నయాబాది, భైంసా. (ముఠా ప్రధాన సూత్రధారి, గతంలో కుబీర్, భైంసా, ముధోల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జైలుకు వెళ్ళింది).
నజ్మా బేగం (29), తండ్రి బషీర్ (ఖతీజా బేగం కుమార్తె).
షేక్ అన్జద్ (39), తండ్రి బషీర్ (ఖతీజా బేగం కుమారుడు, గతంలో నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్ పరిధిలో జైలుకు వెళ్ళాడు).
అబ్దుల్ జుబైర్ తండ్రి అబ్దుల్ మాతీన్ నివాసం: నయాబాది, భైంసా.
షైక్ వసీం అహ్మెద్ ఏ నదీమ్ తండ్రి షైక్ ఫహీం అహ్మద్, నివాసం: నయాబాది, భైంసా.
6.తహేరా బర్త షేక్ అన్జద్, నివాసం: నయాబాది, భైంసా. ఇట్టి కేసు లకు సంబంధించి నిందితుల నుండి స్వాధీన పరచుకున్న సొత్తు:
కేసు యెక్క వివరాలు: నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేధి 17.06.2026 నాడు సాయంత్రం 5 గంటల కు నవీపేట్ బస్సు స్టాండ్ నందు వంకర విజయలక్ష్మి వయసు 76 సం, బస్సు ఎక్కుతుండగా,ూా1/ఖతీజా బేగం,ూా2/నజ్మా మరియుూా3/ఆంజద్ అతని బార్యూా4/తాహెరా మరియుూా5/అల్తాఫ్ లు కలిసి ఆమె మెడలోని బంగారు గుండ్ల తాడును కత్తిరించి, అన్జద్‌కు చెందిన ఎర్టిగా కారులో భైంసాకు పరారయ్యారు.

ఇదే తరహాలో నిజామాబాద్, నందిపేట బస్టాండ్లలో వీరు వరుసగా బంగారు గాజులు, నెక్లెస్, పుస్తెలతాడు మరియు గుండ్ల తాడులను దొంగిలించినట్లు పోలీసుల విచారణలో స్వచ్ఛందంగా అంగీకరించారు. నేడు దొంగిలించిన సొత్తు ని అమ్ముకోడానికి నిజామాబాద్ వస్తుండగా పోలీసులు వీరిని పట్టుకున్నారు. వీరు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ఒక ముఠ గా ఏర్పడి వయసు పైబడినటువంటి మహిళలను లక్ష్యంగా చేసుకుని బస్ స్టాండ్ లలో రద్దీ గా ఉన్న సమయంలో మహిళల మేడల లో, బ్యాగులలో నుండి బంగారు ఆభరణాలు, నగదు దొంగతనాలు చేస్తున్నట్లు విచారణలో తెలిసింది. తదుపరి వీరు అంతకు ముందు కూడా కుబీర్, భైంసా, ముధోల్, ఆర్మూర్ నందు పలు దొంగతనాలు చేసి జైల్ కి వెళ్ళి వచ్చినారు. ఈ అంతర్-జిల్లా దొంగల ముఠాను నవీపేట్ పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ పరిధిలోని నవీపేట్ సబ్-ఇన్స్పెక్టర్ కె. శ్రీకాంత్ మరియు సిబ్బంది పంచుల సమక్షంలో ఈ దాడి నిర్వహించారు. ఇట్టి ముట సభ్యులు అయిన నదీమ్, జుబేర్, తహేరా లను కూడా పట్టుకోవదమైనధి.

ఇట్టి కేసు చేధనకు నిజామాబాదు డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, బి. ప్రకాష్ యాదవ్ గారి అధ్వర్యంలో టీం లుగా ఏర్పడి బి.శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, కే.శ్రీకాంత్ సబ్ ఇన్స్పెక్టర్ పిఎస్ నవీపేట్ ,ూూ× గఫర్, ఎఐ రాజేశ్వర్, కానిస్టేబుల్ రాజారెడ్డి, రాకేశ్, సర్దార్ సింగ్, శ్రీకాంత్ గౌడ్, దత్తాత్రేగౌడ్, జఐ= సెల్ టీం సాగర్, శ్రీనివాస్, సందీప్, నాగరాజు, రాకేశ్, లలిత, ప్రవళిక, మరియు ఇతర సిబ్బంది అందరిని గౌరవ జూ శ్రీ.ూ. సాయి చైతన్య ×ూా నిజామాబాదు గారు అభినంధించారు.



## కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

బుసిరెడ్డిపల్లి గ్రామ విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య చదువుకోవడం కోసం శ్రీరంగాపురం మండల కేంద్రానికి బుసిరెడ్డిపల్లి గ్రామం నుండి 30 మంది విద్యార్థులు వెళ్తా ఉన్నారు వీరికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి వనపర్తి డిపో అధికారులు స్పందించి బస్సును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, గ్రామ 4వ వార్డ్ మెంబర్ ఏటూరి రాజు శనివారం రోజు వనపర్తి డిపో ౧× 3 కృష్ణయ్య గారికి వినతిపత్రం అందజేశారు, వనపర్తి డిపో నుండి వీపనగండ్ల వెళ్లే బస్సులను నగరాల ఒకటవ సెంటర్, బుసిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా సర్వీస్ లో నడపాలని విజ్ఞప్తి చేశారు, బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు రెవెన్యూ పరంగా శ్రీరంగాపూర్, వీపనగండ్ల మండలాల కూడా వెళ్లవలసి ఉందని, ఈ సర్వీసులు అందుబాటులోకి వస్తే విద్యార్థులు, ఉద్యోగులు మరియు గ్రామ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వివరించారు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు,

## శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి పాదాలు బహూకరణ



మల్దకల్ జూలై 4 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రాయచూరు కి చెందిన గదర్ బేట్టప్ప పద్మావతమ్మ దంపతులు 524 గ్రాములు దాదాపు రూ. 1,70,000 ల విలువగల వెండి పాదాలను శ్రీ తిమ్మప్ప స్వామికి బహూకరించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆదేశాలతో ఆలయ అర్చకులకు అందించగా శ్రీ స్వామివారి పాదముల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలకు స్వామివారి శేష వస్త్రం చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబంతోపాటు అర్చకులు రవి, చంద్రశేఖర రావు వాల్మీకి పూజారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: ఎంఆర్ఓకు టీపీయూఎస్ వినతి

చిన్నంబావి, జూలై 04: ( విజన్ఆంధ్ర) : నూతన పీఆర్సీ అమలు, 6 డీఏల మంజూరు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల వంటి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల రెవెన్యూ కార్యాలయంలో ఎంఆర్ఓ శ్రీనివాస్‌కు టీపీయూఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ నాయకులు ఎన్. భరత్ కుమార్, ఆర్. శివుడు, పి. మణ్యెంకొండ, వి. శ్రీలక్ష్మి, పి.పవన్ కుమార్, ఎ. శివరాముడు, చంద్రశేఖర్, కరుణాకర్, నరేందర్, అనిత, సాయి జ్యోత్స్న, సంజీవ, శ్యామలీల దేవి, రాఘవేంద్ర, మధు, స్వామి లోకనాథ్, వెంకటస్వామి, అనూష, షబానా బేగం, పుష్పవతమ్మ, కవిత, రత్నయ్య, యాదయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు భద్రత కుదించడం అనైతికం

### - వనపర్తి జిల్లా బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గట్టుయాదవ్

వనపర్తి జిల్లా బ్యూరో జులై 04 (విజన్ ఆంధ్ర):ప్రశ్నించే గొంతుకలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనీ

వనపర్తి బిఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు గట్టు యాదవ్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో బి.ఆర్.ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.

నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండున్న ఏండ్లుగా అరాచక,అవినీతి పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. మాజీ ఐపిఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అవినీతి,విధ్వంస పాలనను గొంతెత్తి నిలదీస్తుంటే మా అవినీతి ప్రజలలో తీవ్ర వ్యతిరేకతను తీసుకొస్తుందని తట్టుకోలేక ఏ విధమైన ముందస్తు సమాచారం లేకుండా ఉన్నఫళంగా భద్రతను తగ్గించడాన్ని తీవ్రంగా ఖండిస్తునామన్నారు. సుదీర్ఘ సేవలు రాష్టానికి అందించి శాంతి భద్రతలు కాపాడడానికి అసాంఘిక శక్తులతో తన ప్రాణాలు సహితం లెక్కచేయకుండా పోరాడిన ఉన్నతస్థాయి అధికారికి ప్రభుత్వం ఇస్తున్న గౌరవం ఇదేనాని ప్రశ్నించారు. వ్యక్తిగత కక్ష్యతో ప్రవీణ్ కుమార్ సతీమణి మహాలక్ష్మిని ప్రాధాన్యత లేని శాఖకు బదిలీ చేయడం నీచమైన చర్యన్నారు.

ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ కి ప్రభుత్వం రక్షణ కల్పించకపోయినా ప్రజలే కాపాడుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఒకవేళ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమారు కు ఎటువంటి ముప్పు వాటిల్లినా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మంత్రుల సతీమణులు ఉన్నత స్థాయిలో ఉన్నా ఏనాడు వారిపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు వెంటనే భద్రత కల్పించాలని కోరుతూ నాయకులు జిల్లా ఎస్.పి డి.సునీతా రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గతములో ఉన్న భద్రతను యధావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ జెడ్.పి.టి.సి పద్మ వెంకటేష్,ధర్మా నాయక్,ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, మండల అధ్యక్షులు కె.మాణిక్యం,వనం.రాములు, నాయకులు ఉంగ్లం. తిరుమల్ ,జాత్రు నాయక్,దొడ్ల.రాములు విజయ్ కుమార్, కౌన్సిలర్స్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి,ఏర్వ.అరుణ శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, స్టార్.రహీమ్, ఇమ్రాన్,వెంకట్ సాగర్, హేమంత్ ముదిరాజ్,జోహెబ్ హుస్సేన్,సూర్యవంశం.గిరి,సయ్యద్.జమీల్, మహేశ్వర్ రెడ్డి.బాలస్వామి,వడ్డే.రమేష్,చిట్యాల.రాము, కవితా నాయక్ మంద.రాము,నందిమల్ల.రమేష్, వడ్డేమాన్.రవి,నాగరాజు,యుగంధర్ రెడ్డి,గంధం. విజయ్, గౌర్ల.బాలయ్య, అలీమ్,శిరీవాటి. శంకర్, ఖాదర్భా,ఖాదర్,విజయ్ సాగర్,లోకాజి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కు కళాశాలలో పలు సమస్యలపై వినతి

అలంపూర్ జూలై 4 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ సమస్యలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. కళాశాలలో పాత భవనాలు కూల్చివేత, నూతన కోర్స్ ఎంపిఎచ్ డబ్యూ(ఎఫ్) ( మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ) అందుబాటులోకి తేవడం. కళాశాల చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం గురించి వివరించడం జరిగింది. తర్వాత ఎమ్మెల్యే కి శాలువాతో సన్మానం చేసి, పూల కుండీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ , తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుంది అని తెలియజేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందిస్తూ పై అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్తానని తెలియజేశారు. కళాశాలలో ఉన్న లైబ్రరీని, డిజిటల్



క్లాసులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది,మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి: విద్యార్థి సంఘాల పిలుపు

మహబూబ్‌నగర్ అర్బన్ జూలై 4 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపడం, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో వేలాది ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థుల చదువులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యాసంస్థల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి కనీస మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు తదితర వస్తువులను బలవంతంగా విక్రయిస్తూ అదనపు భారం మోపుతున్నాయని ఆరోపించారు.

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, భద్రతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, విద్యను మరింత కార్పొరేటీకరించే జాతీయ విద్యా విధానం--2020 అమలును నిలిపివేయాలని కోరారు.

ఈ సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు మారుతి, జిల్లా కార్యదర్శి సీతారాం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా కార్యదర్శి భారత్, జిల్లా ఉపాధ్యక్షుడు నందు, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్, విద్యార్థి నాయకులు విజయ్, మణికంఠ, సురేష్, సాగర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలు న్యాయ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

మహబూబ్‌నగర్ అర్బన్ జులై 4 (విజన్ ఆంధ్ర) : గ్రామీణ ప్రాంత ప్రజలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రవీందర్ నాయక్ సూచించారు. శనివారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఇప్పలపల్లి గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిషేధం, వరకట్న నిషేధ చట్టం, బాల కార్మికుల నిషేధం, పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో), భూవివాదాల పరిష్కారం తదితర అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఎమ్మార్వో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. న్యాయ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లేదా లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ రాజు యాదవ్ మాట్లాడుతూ వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్లకుండా సాధ్యమైనంత వరకు రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ఉత్తమమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ రాజు యాదవ్, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాజ్, గ్రామ సర్పంచ్ మంగి ఆశ, ఉప సర్పంచ్ కృష్ణయ్య, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల ఎన్నికలు..ముగిసిన నామినేషన్ పర్వం

గద్వాల జులై 04 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని నాలుగు, మల్దకల్ మండలంలోని ఒకటి కలిపి మొత్తం ఐదు చేనేత సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ పర్వం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. నామినేషన్ల సంఖ్యను పరిశీలిస్తే, గద్వాల హెచ్‌డబ్ల్యూసీఎస్ (పెద్ద చేనేత సహకార సంఘం)లో మాత్రమే హోరాహోరీ పోటీ నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి.
హెచ్‌డబ్ల్యూసీఎస్‌లో మొత్తం 671 మంది సభ్యులు ఉండగా, 21 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఈ సంఘంలో ఎన్నికలు రాజకీయంగా ఆసక్తికరంగా మారనున్నాయని చేనేత కార్మికులు అభిప్రాయపడుతున్నారు.
ప్రియదర్శిని చేనేత మహిళా సహకార సంఘంలో 251 మంది సభ్యులు ఉండగా 9 మంది, రాజరాజేశ్వరి మిక్స్‌డ్ ఫ్యాబ్రిక్స్ చేనేత సహకార సంఘంలో 226 మంది సభ్యులకు గాను 10 మంది, శ్రీ రాఘవేంద్ర సిల్క్ ఉత్పత్తిదారుల సహకార సంఘంలో 158 మంది సభ్యులకు గాను 9 మంది నామినేషన్లు దాఖలు చేశారు.
మల్దకల్ మండలం బూడిదిపాడు గ్రామంలోని దివ్య హ్యాండ్లూమ్స్ చేనేత సహకార సంఘంలో 132 మంది సభ్యులు ఉండగా, 9 మంది మాత్రమే నామినేషన్లు వేశారు.
నామినేషన్ల సంఖ్యను బట్టి గద్వాలలోని ప్రియదర్శిని, రాజరాజేశ్వరి, శ్రీ రాఘవేంద్ర సిల్క్ సహకార సంఘాలతో పాటు బూడిదిపాడులోని దివ్య హ్యాండ్లూమ్స్ సహకార సంఘంలో ఎన్నికలు ఏకగ్రీవమయ్యే అవకాశాలు ఉన్నాయని చేనేత కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, గద్వాల హెచ్‌డబ్ల్యూసీఎస్‌లో మాత్రం "నువ్వా–నేనా" అన్నట్లుగా హోరాహోరీ పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు.
నామినేషన్ పత్రాల పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితా వెలువడనుండగా, చేనేత వర్గాల్లో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది.

# కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా శివరాం రెడ్డి నియామకం



మాగనూరు,జులై 4 (విజన్ ఆంధ్ర) : మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా శివరాం రెడ్డి గారిని నియమించడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజలకు చేరువ చేసేలా కృషి చేస్తారనే నమ్మకాన్ని నాయకులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివరాం రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తన నియామకానికి సహకరించి ప్రోత్సహించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు ఈ అవకాశం కల్పించడం గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా నిలుస్తానని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్న ఆయన, అందరినీ సమన్వయం చేసుకుంటూ ఐక్యతతో ముందుకు సాగుతామని తెలిపారు..

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

## - జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్

గద్వాల జులై 04 (విజన్ ఆంధ్ర) : మహిళలు స్వయం ఉపాధి రంగంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ తెలిపారు. శనివారం గద్వాల పట్టణంలోని మోమిన్ మొహల్లాలో స్వార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముస్లిం మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి పై స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. సాంకేతికంగా అభివృద్ధి చెందిన కుట్టుమిషన్ పై ప్రజలలో ఇంకా ఆదరణ పెరుగుతూ ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరదు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు అతికుర్ రెహమాన్, సంక్షేమ శాఖ సంచాలకులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే వెళ్లి సేవలు అందించే వాహనం సేవలు వినియోగించుకోండి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.జె సంధ్యా కిరణ్మయి



గద్వాల జులై 04 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె సంధ్య కిరణ్మయి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు ఆదేశాల మేరకు ఇంటి వద్దకే వెళ్లి సేవలు అందించే వాహనం( మొబైల్ టీం) క్యాన్సర్ తో బాధపడుతున్న వారిని, 60 ఏళ్ల వృద్ధులను, బెడ్ రిడెన్ పేషెంట్లను,ఎన్ సి డి. కాంప్లికేటెడ్ కేసుల కోసం జిల్లా నుండి బయలుదేరుతుందని ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# ఇంటర్ ఫస్ట్ఇయర్ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం: డిసిఓఏ ఆర్ లక్ష్మి



తెలకపల్లి , జులై 4( విజన్ ఆంధ్ర)సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బాలికల ఇంటర్ ఫస్టియర్ స్పాట్ అడ్మిషన్లకు ఈనెల 6న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు అదే విధంగా బాలుర ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లకు అదే రోజు జెపి నగర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల లో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు డిసిఓ ఏఆర్ లక్ష్మీ తెలిపారు జిల్లాలోని అర్హత గల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తూ, ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని ప్రోత్సహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

వనపర్తి జిల్లా బ్యూరో జులై 04 (విజన్ ఆంధ్ర ):పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తూ, ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులను అధికారులు చైతన్యపరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.
శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.
ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పంట మార్పిడి విధానాలను విస్తృతంగా అమలు చేయాలని, కూరగాయల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు అనుసరించేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి రైతులకు కావాల్సినంత అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని, ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్లు స్వయంగా నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో 71.45 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి అయిందని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించి 100% పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాపించే అవకాశమున్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు ఎరువుల అక్రమ రవాణా, అరికట్టాలని ఆదేశించారు. వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వివరించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట జెడ్పీహెచ్ఎస్‌లో 350 మంది విద్యార్థులకు టీ-షర్టుల పంపిణీ



చౌటకూర్ జూలై 04 (విజన్ ఆంధ్ర):- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) చౌటకూర్ మండలంలోని శివంపేటలో శనివారం 350 మంది విద్యార్థులకు ఉచితంగా టీ-షర్టులను పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అద్దంకి తిరుమల వాణిశ్రీ కుటుంబ సభ్యుల సౌజన్యంతో సుమారు రూ.1 లక్ష వ్యయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమ వంతుగా ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో టీ-షర్టులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాల వల్ల ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో మరింత గౌరవం, విశ్వాసం పెరుగుతాయని ఆమె పేర్కొన్నారు.అనంతరం వాణిశ్రీ కుటుంబ సభ్యులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వారి సేవాభావాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానానికి ఇరవై ఏళ్లు

**- చర్లలో ఘనంగా పాలాభిషేకం**

చర్ల, జూలై 4 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు,అనంతరం కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ వేడుకల్లో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, జెడ్పీటీసీ సభ్యునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, తన పట్టుదల మరియు అంకితభావంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి ప్రస్థానం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు,రాజకీయాల్లో నిరంతరం కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన నిరూపించారని కొనియాడారు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు మరియు పేదల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం యువతకు ఆదర్శనీయమని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పోషించిన పాత్ర అద్వితీయమని ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, పార్టీ బలోపేతానికి తామంతా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం

**- ప్రజాసేవలో ఆయన ఆదర్శప్రాయుడు**

**- తెలుగు ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ప్రజానేత**

**- రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 4 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన ప్రజాసేవలను స్మరించుకున్నారు. రాజకీయాల్లో నిజాయితీ, నిరాడంబరత, ఆర్థిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన రోశయ్య రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజల సంక్షేమాన్ని ఎల్లప్పుడూ ముందుంచి పనిచేసిన గొప్ప నాయకుడిగా ఆయన చిరస్థాయిగా గుర్తుండిపోతారని తెలిపారు. పరిపాలనలో విలువలు, పారదర్శకతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని అన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ఏఈ మీర్, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టీఎంసీ మౌనిక, పలువురు కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొని రోశయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ!!

**- రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్**

**- షాపులకు ఇన్సూరెన్స్ కల్పించాలని విజ్ఞప్తి**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 4 (విజన్ ఆంధ్ర): గోదావరిఖని లక్ష్మీనగర్ షాపింగ్ ఏరియాలో శుక్రవారం అర్ధ రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన వాసవి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి దుకాణ యజమాని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం సంఘటన స్థలంలో పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అర్ధరాత్రి షార్ట్‌సర్క్యూట్ కారణంగా చోటుచేసుకున్న ఈ ఘటనలో దుకాణంలోని సామగ్రి పూర్తిగా దగ్ధమై భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందన్నారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.15 లక్షల నష్టపరిహారం అందించాలని, ఇందుకోసం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా లక్ష్మీనగర్‌లోని అన్ని షాపులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు షాపులు, ఇళ్ల పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు భవిష్యత్తులో వ్యాపారులకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణ దాసు మారుతి, కిరణ్, కోడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రక్షాళన దిశగా చర్ల తహసీల్దార్ కార్యాలయం

**- కొత్త రూపురేఖలతో ప్రజలకు మెరుగైన సేవలు**



చర్ల, జూలై 4 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశానుసారం భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ చొరవతో డిప్యూటీ కలెక్టర్ మురళి ఆధ్వర్యంలో చర్ల మండలంలోని తహసీల్దార్ కార్యాలయం సరికొత్త శోభను సంతరించుకుంటుంది, గత కొంతకాలంగా కార్యాలయ భవనం రంగులు వెలిసిపోయి, సరైన నిర్వహణ లేక ఇబ్బందికరంగా కనిపించేది, ఈ పరిస్థితిని గమనించిన డిప్యూటీ కలెక్టర్ మురళి, కార్యాలయ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు, జిల్లా ఉన్నత అధికారుల చొరవతో కార్యాలయానికి నూతన రంగులు వేయించి, భవనానికి అందమైన రూపురేఖలను తీసుకువచ్చారు. కేవలం భవన సౌందర్యమే కాకుండా, పరిపాలనలో కూడా డిప్యూటీ కలెక్టర్ మురళి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు, ప్రజలకు పాలన మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో, కార్యాలయంలోని ప్రతి విభాగాన్ని క్రమబద్ధీకరించారు, పరిపాలనా సౌలభ్యం కోసం కార్యాలయాన్ని విభాగాల వారీగా ప్రత్యేక డెస్కులుగా ఏర్పాటు చేయడంతో పాటు, ఉద్యోగులకు ప్రత్యేక స్థానాలను కేటాయించారు, దీనివల్ల కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం మరింత వేగంగా, సులభంగా జరిగే అవకాశం ఏర్పడింది

పనితీరులో పారదర్శకతను పెంచుతూ, కార్యాలయ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చిన డిప్యూటీ కలెక్టర్ మురళి పనితీరును పలువురు ప్రశంసిస్తున్నారు, కార్యాలయంలో చేపట్టిన ఈ మార్పులు అధికారుల అంకితభావానికి నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు, ఈ ప్రక్షాళనతో చర్ల తహసీల్దార్ కార్యాలయం ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలను అందించే కేంద్రంగా మారుతోంది

# విశ్వేశ్వరయ్య స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ గా రామాపురం తిమ్మారెడ్డి



గద్వాల జూలై 04( విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ గా రామాపురం తిమ్మారెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. శనివారము స్కూల్లో చైర్మన్ గా సాయి బాబా,వైస్ చైర్మన్ తో పాటు , కొత్త బాడీ కూడా ఎన్నుకోవడం జరిగిందనీ రామాపురం కిరణ్ తెలిపారు. అనంతరం చైర్మన్ ,వైస్ చైర్మన్ తో పాటు స్కూల్ కమిటీ సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాలను కప్పి అభినందనలు తెలపడం జరిగిందనీ కిరణ్ తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 4 (విజన్ ఆంధ్ర) : కాటారం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గంగారం గ్రామంలో బండం శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సుకుమార్ రెడ్డి, అఖిలల రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒడిపించ గ్రామంలో కూరల రాజయ్య కుమార్తె హిమశ్రీ, సాయి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలివిడిగా ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, రైతులతో ప్రస్తుత వర్షపాతం పరిస్థితులు, సాగు పరిస్థితుల గురించి ఆరా తీశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అందరినీ ఆప్యాయంగా పలకరించారు.

## పేద విద్యార్థులకు రూ. లక్ష విలువైన టీ-షర్టుల పంపిణీ

చౌటకూర్, జూలై 04 (విజన్ ఆంధ్ర ):- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 350 మంది విద్యార్థులకు రూ. లక్ష వ్యయంతో టీ-షర్టులను పంపిణీ చేశారు. జెడ్పీహెచ్ఎస్ శివంపేటలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీమతి అద్దంకి తిరుమల వాణిశ్రీ, ఆమె భర్త స్కూల్ అసిస్టెంట్ సంపత్ కుమార్, వాణిశ్రీ తండ్రి శ్రీ వెంకట కృష్ణమాచార్యులు, సోదరులు శ్రీ నరసింహాచార్యులు (అమెరికా), శ్రీ సుప్రసన్నాచార్యులు (కెనడా)ల సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు టీ-షర్టులు అందించడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వేదశ్రీతో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వాణిశ్రీ, ఆమె కుటుంబ సభ్యుల సేవాభావాన్ని అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిశ్రీ కుమారుడు శ్రీవాస్తవ్, కోడలు శ్రీనిజ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ- ప్రైమరీ మెరిట్ జాబితా విడుదల మరియు అభ్యంతరాల స్వీకరణ..

### -మండల విద్యాశాఖ అధికారి అనితాదేవి ..

మరిపెడ , విజన్ ఆంధ్ర: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో మంజూరైన 6 ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా పోస్టుల తాత్కాలిక మెరిట్ జాబితా మరిపెడ మండల వనరుల కేంద్రంలో ప్రదర్శించబడింది. ఇట్టి మెరిట్ లిస్ట్ పై అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నయెడల, వాటిని సోమవారం 06/07/26 న సాయంత్రం 5 గంటలవరకు స్వీకరించబడును . మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని ప్రీ-ప్రైమరీ విభాగానికి మంజూరైన 6 పాఠశాలలలో ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఆయా పోస్టుల నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను మండల విద్యాశాఖ కార్యాలయం మరిపెడ ఎం ఆర్ సి లో ప్రదర్శించబడినట్లు మండల విద్యాశాఖాధికారి, అనితాదేవి తెలిపారు.

కావున ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎం ఆర్ సి లో ప్రదర్శించబడిన తాత్కాలిక మెరిట్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి,ఏవైనా అభ్యంతరాలు లేదా ప్రకటించిన వివరాలలో ఏవైనా వ్యత్యాసాలు గమనించినట్లయితే, అట్టి అభ్యంతరాలకు తగిన సంబంధిత ఆధార ధ్రువపత్రాలతో 06-07-2026 వ తారీఖున (సోమవారం) సాయంత్రం 5.00 గంటలలోపు మండల విద్యాశాఖాధికారి, మరిపెడ ఎం ఆర్ సి లో లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు.

నిర్దేశించిన గడువు అనంతరం అందిన అభ్యంతరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబడవని, కావున సంబంధిత అభ్యర్థులు తప్పనిసరిగా ఇచ్చిన గడువులోపు తమ అభ్యంతరాలను సమర్పించుకోవాలని కోరారు. అందిన అన్ని అభ్యంతరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా సెలక్షన్ కమిటీ పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితా జిల్లా విద్యా శాఖాధికారి, వారిచే విడుదల చేయబడుతుందని మండల విద్యాశాఖాధికారి జి. అనితాదేవి తెలిపారు. కావున అభ్యర్థులందరూ గమనించగలరనీ మనవి..

# క్యాతన్ పల్లిలో కౌన్సిల్ సమావేశం

### -18 అంశాలకు ఆమోదం

మందమర్రి, జూలై 4 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ప్రవేశపెట్టిన 18 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. కాగా మిగిలిన రెండు అంశాలను రాబోయే కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టాలని కౌన్సిల్ సభ్యులు కోరారు. అత్యవసర రహదారి మరమ్మత్తులు,నర్సరీలో మొక్కల సంరక్షణ,టౌన్ లెవెల్ ఫెడరేషన్ పనుల కొరకు ఆరుగురు కార్మికులను నాలుగు నెలలు కొనసాగించేందుకు, ఓసి ప్రాజెక్టు మట్టి రవాణా,ఒప్పంద కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్,నీటి సరఫరా లీకేజీ,సామాగ్రి కొనుగోలు,సిస్టం అసిస్టెంట్ కాలపరిమితి పెంపు,చైన్ సా పరికరం కొనుగోలు,పోర్టబుల్ వాటర్ పంప్ కొనుగోలు,వార్డు సభలలో ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ సామాన్లు, త్రాగునీరు,సౌండ్ సిస్టం బిల్లు,పిచ్చి మొక్కల తొలగింపు,మురికి కాలువల శుభ్రం, పారిశుద్ధ్య పనుల కొరకు 30 మంది కార్మికులను మూడు నెలల కేటాయింపు,శ్రీనివాస,ఏంఎన్ఆర్ గార్డెన్స్ వద్ద ప్రమాదాలను నివారించుటకు రంబుల్ స్ట్రిప్స్ కొనుగోలు అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,ఆర్వో సతీష్,డిఈ సాయి కిరణ్,సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్,సీనియర్ అకౌంటెంట్ వీరన్న,టిపిఎస్ రాజ్ కుమార్,టిపిబిఓ సాయి నిఖిల్ పాల్గొన్నారు.

## ఇంటి దొంగతనం కేసును ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు

### ప్రధాన నిందితుడి అరెస్టు.. 14 తులాల బంగారు ఆభరణాలు, ఐఫోన్ స్వాధీనం

షాద్ నగర్, విజన్ ఆంధ్ర జూలై 4: షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాలాజీ టౌన్‌షిప్‌లో ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మొహమ్మద్ సోహెల్ ఖురేషి (26)ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలుతో పాటు ఒక ఐఫోన్ 17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ఇమ్రాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. జూన్ 22వ తేదీ రాత్రి సాయిబాలాజీ టౌన్‌షిప్‌లోని యెన్నం వీరేందర్ రెడ్డి ఇంటి ప్రధాన తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు, బెడ్‌రూమ్‌లోని బీరువా తాళాలను ధ్వంసం చేసి సుమారు 18 తులాల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 517/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులు దొంగిలించిన బంగారు ఆభరణాలను పంచుకున్నట్లు తేలింది. తన వాటాగా వచ్చిన రెండు బంగారు ఉంగరాలను విక్రయించి సుమారు రూ. లక్ష పొందిన సోహెల్, అందులో రూ. 76 వేలతో హైదరాబాద్ కోటి జగదీష్ మార్కెట్‌లో ఐఫోన్ 17 ఎయిర్ మొబైల్ కొనుగోలు చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. మిగిలిన నగదును వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసి, మిగిలిన బంగారు ఆభరణాలను తన ఇంట్లో దాచిపెట్టినట్లు వెల్లడించాడు. జూలై 4న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వెళ్తుండగా షాద్‌నగర్ క్రైమ్ టీం, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. అనంతరం పంచనామా నిర్వహించి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అదేవిధంగా నిందితుల వద్ద మూడు తులాల మిర్యాల బంగారు గొలుసు,మొత్తం ఎనిమిదిన్నర తులాల బరువున్న మూడు బంగారు హారాలు,రెండున్నర తులాల బరువున్న ఐదు జతల బంగారు చెవిపోగులు,తెలుపు రంగు ఐఫోన్ 17 ఎయిర్ మొబైల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ కేసును ఛేదించిన ఎస్ఐలు ఆర్. శ్రీకాంత్ నాయక్, శివరెడ్డి, షాద్‌నగర్ క్రైమ్ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్, కానిస్టేబుళ్లు కరుణాకర్, సంతోష్, జాకీర్, మోహన్‌లాల్, రాజు, రఫీతో పాటు సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసు సిబ్బంది ప్రవీణ్, రాజులను షాద్‌నగర్ డీసీపీ శ్రీమతి శిరీష రాఘవేంద్ర అభినందించారు. వారి ప్రతిభను గుర్తించి తగిన నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలి...

### బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్...

బోధన్, జులై 04 (విజన్ ఆంధ్ర) : ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాస్ తన మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బోధన్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే షకిల్ అమీర్ నివాసంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం నాయకులు బీఆర్ఎస్ పార్టీపై, మాజీ ఎమ్మెల్యే షకీల్ పై విమర్శలు చేయడం సరికాదన్నారు. తమ వార్డులలో అభివృద్ధి కోసం తమ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఒక వేళ అభివృద్ధికి నిధులు ఇవ్వని పక్షంలో తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలతో కలిసి పోరాడతామన్నారు. కో ఆప్షన్ ఎన్నికలలో తమ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇవ్వలేదని తెలిపారు. అనవసరంగా బిఆర్ఎస్ పార్టీపై, మాజీ ఎమ్మెల్యే షకీల్, ఆయన కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం మానుకొని కాంగ్రెస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకుని అనుభవిస్తున్న ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాస్ తన వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. కో ఆప్షన్ ఎన్నికలలో తాము ఎవరికీ మద్దతు ఇవ్వకుండా స్థబ్దతగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో మోబీన్ అహ్మద్, గుమ్ముల అశోక్ రెడ్డి, సయ్యద్ అజర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## భద్రాద్రి రామయ్య ను దర్శించుకున్న ప్రముఖ న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డి

వెంకటాపురం, జూలై 04 (విజన్ ఆంధ్ర) శనివారం ప్రత్యేక దినం సందర్భముగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ స్వామి ఆలయం లో ములుగు జిల్లా,వెంకటాపురం గ్రామపుర ప్రముఖులు, ప్రముఖ న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి మొక్కులు తీర్చుకుని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. రామయ్య ఆలయ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ ప్రత్యేక సహకారం తో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా , తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టాలని అహర్నిషలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పాడి పంటలతో ఆయు ఆరోగ్య అష్ట ఐశ్వర్య లతో చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎత్తు తగ్గించి రామయ్య ఆలయ నిర్మాణం పూర్తిగా ఆధునీకరణ పనులు సాంకేతికంగా శాస్త్రీయంగా దృఢంగా నిర్మించి భక్తులకు సౌకర్యంగా సౌలభ్యంగా చేస్తున్న నిర్మాణ పనులు కు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన గోదావరి జలాలు పెరిగి భక్తులకు ప్రజలకు , ఆలయం కు ఇబ్బందులు ఎదురు కాకుండా భద్రత కల్పించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి రామయ్య నడయాడిన పుణ్యభూమి లో భక్తులకు రక్షణ కల్పించాలని నూతన బ్రిడ్జి నిర్మాణం పిల్లర్లు అప్రోచ్ రోడ్ నిర్మాణం పూర్తి బలీయంగా బలిష్టంగా వంద సంవత్సరాల పాటు బ్రిడ్జి భక్తుల కు ప్రజలకు ఉపయోగ పడే విధంగా నాణ్యంగా తిరిగి నిర్మాణం చేపట్టాలని న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.